





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 | సంచిక : 273 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | ఆదివారం 8 జూన్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda







## రేవంత్ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధం!...
# అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్



- తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఆమోదం
- నేడు కేబినెట్ విస్తరణ జరిగే సూచనలు
- కొత్తగా ముగ్గురు లేదా నలుగురికి మంత్రి పదవులు దక్కే అవకాశం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆమోదం తెలిపింది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలో త్వరలోనే కొత్త మంత్రులు చేరే అవకాశం ఉంది. విస్తరణ ప్రక్రియ రేపు జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురు నుంచి నలుగురు సభ్యులకు స్థానం కల్పించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీలో అంతర్గత కసరత్తు వేగవంతమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై సీనియర్ నాయకులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. అధిష్ఠానం నుంచి సూత్రప్రాయంగా అనుమతి లభించడంతో, మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే దానిపై ముఖ్యమంత్రి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధిష్ఠానం ఆమోదం తెలపడంతో ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

## ప్రాజెక్టు డిజైన్ పూర్తిగా కేసీఆర్ వ్యక్తిగత నిర్ణయం



- కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఈటల రాజేందర్, హరీశ్ రావులకు డిజైన్ చర్చల్లో ప్రమేయం లేదని స్పష్టం
- చేవెళ్లకు నీళ్లిస్తామన్న కాంగ్రెస్ మాట నిలబెట్టుకోలేదని విమర్శ
- నిజం మాట్లాడినందుకే ఈటలను కేసీఆర్ పార్టీ నుంచి పంపించారని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:**కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ రూపకల్పన బాధ్యత పూర్తిగా నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని, ఈ విషయంలో మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్‌కు ఎలాంటి ప్రమేయం లేదని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టు డిజైన్‌పై జరిగిన చర్చల్లో హరీశ్ రావు గానీ, ఈటల రాజేందర్ గానీ పాల్గొనలేదని ఆయన తెలిపారు. తాను ఈటల రాజేందర్‌కు మద్దతు ఇవ్వడానికి రాలేదని, కేవలం వాస్తవాలు చెప్పడానికే వచ్చానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఈటల రాజేందర్... కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారంటూ

వివరాలు 2లో..

## పాకిస్థాన్, భారత్‌లను ఒకేలా చూస్తామంటే అంగీకరించేది లేదు!

- పాకిస్థాన్‌పై నిప్పులు చెరిగిన భారత విదేశాంగ మంత్రి జైశంకర్
- ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తేల్చిచెప్పిన వైనం
- చెడ్డవాళ్లను, బాధితులను ఒకేలా చూడలేమన్న మంత్రి
- బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో ఢిల్లీలో కీలక భేటీ



**పెన్ పవర్ డెస్క్:**భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ పొరుగుదేశం పాకిస్థాన్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎన్నటికీ సహించబోదని,

వివరాలు 2లో..

### సోనియా గాంధీకి అస్వస్థత..
## హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం హిమాచల్ పర్యటనలో ఉన్న ఆమె శనివారం (జూన్ 7) అనారోగ్యానికి గురికావడంతో వెంటనే సోనియాను ఆసుపత్రికి తరలించారు. సిమ్లాలోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ఆమెకు చికిత్స అందిస్తున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం హిమాచల్ ప్రదేశ్?కు వెళ్లిన ఉన్న సోనియా గాంధీ సిమ్లాలోని ఛరబ్రాలోని గాంధీ ప్రైవేట్ నివాసంలో బస చేస్తున్నారు. ఈ క్రమంలోనే అలసటకు గురికావడంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రత్యేక వైద్యుల బృందం ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించింది. సోనియా గాంధీని చెకప్ కోసం ఆసుపత్రికి

వివరాలు 2లో..

## రాజీవ్ స్వగృహ ఆస్తుల అమ్మకానికి
# ప్రభుత్వం పచ్చజెండా

- రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆస్తుల విక్రయానికి ప్రభుత్వ నిర్ణయం
- ఫ్లాట్లు, టవర్లు, ఖాళీ స్థలాలను దశలవారీగా అమ్మకం
- అభివృద్ధి పనులకు నిధుల సేకరణే ప్రధాన ఉద్దేశం
- ఈ నెల 20 నాటికి విక్రయ నోటిఫికేషన్ జారీకి ఏర్పాట్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల నిధుల సమీకరణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు, టవర్లు, ఖాళీ స్థలాలను విక్రయించేందుకు సిద్ధమవుతోంది. ఈ ఆస్తులను దశల వారీగా అమ్మకానికి ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్

వివరాలు 2లో..



## కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల తెలిసిందే చెప్పారు



**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం కమిషన్ ముందు ఈటెల రాజేందర్ తనకు తెలిసిందే చెప్పారని అన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కమిషన్ ముందు, బయట ఈటల ఒకటే చెప్పారని.. కేసీఆర్ మీద చర్యలు తీసుకోవాలని ఈటెల చెప్పినట్లు తెలిపారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అవినీతికి పాల్పడిన మంత్రులు, ఎమ్మెల్యే ల పై చర్యలు తీసుకుంటామని చెప్పారని.. కానీ ఎవరిపై చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ క్రాక్ అయింది నిజం కాదా.. NDSA రిపోర్ట్ తప్పు ఏవిధంగా అవుతుందని ప్రశ్నించారు. కాళేశ్వరం పై %జదీ×% దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ చేసి ఎన్డీఏ అధికారంలోకి వచ్చిందని రాహుల్ గాంధీ అనటం హాస్యాస్పదంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ వీఎంల ట్యాంపరింగ్ జరిగితే తెలంగాణలో

వివరాలు 2లో..

## నేను ఆపకుంటే భారత్, పాక్ మధ్య అణుయుద్ధం జరిగేది




- భారత్-పాక్ మధ్య అణుయుద్ధాన్ని తానే నిలిపివేశానన్న డొనాల్డ్ ట్రంప్
- వాణిజ్యం ఆపేస్తాననే బెదిరింపుతోనే ఇది సాధ్యమైందని వెల్లడి
- ట్రంప్ వాదనలకు ఊహించని విధంగా మద్దతు పలికిన రష్యా
- ట్రంప్ మధ్యవర్తిత్వ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత అధికారులు
- అమెరికా ఉపాధ్యక్షుడి వద్ద భారత్ తన వైఖరిని స్పష్టం చేసినట్లు వెల్లడి
- గతంలోనూ ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేసినట్లు గుర్తు చేసిన విశ్లేషకులు

వివరాలు 2లో..

### తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ నూతన కార్యవర్గం ఎన్నిక..
## ప్రెసిడెంట్‌గా సునీల్ నారంగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అ ధ్యక్షుడిగా సినీ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సునీల్ నారంగ్ ఎన్నిక య్యారు. 2025, జూన్ 7న హైదరాబాద్‌లో తెలంగాణ ఫిలిం చాంబర్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫిలిం చాంబర్‌కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్స్‌గా రవీంద్ర గోపాల్, కే. ఉదయ్ కుమార్ రెడ్డి ఇద్దరు

వివరాలు 2లో..




## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద చేప ప్రసాదం టోకెన్ కోసం ఎగబడ్డ జనం




**హైదరాబాద్ పెన్ పవర్:** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 2025, జూన్ 8వ తేదీ నుంచి చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం మొదలు కానుంది. మృగశిర కార్తె సందర్భంగా జూన్ 8, 9 తేదీల్లో బత్తిన కుటుంబం ఎగ్జిబిషన్?గ్రౌండ్?లో ప్రతి యేటా చేప ప్రసాదం పంపిణీ చేస్తుంది. చేప ప్రసాదానికి సంబంధించిన టోకెన్లు శనివారం (జూన్ 7) నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు

వివరాలు 2లో..

## కాళేశ్వరం వివాదంలోకి నన్ను అనవసరంగా లాగుతున్నారు

- కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పారంటూ ఆరోపణ
- సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని వెల్లడి
- మేడిగడ్డ అనుమతుల తర్వాతే కమిషన్ వేశారని వ్యాఖ్య
- సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్లి వివరాలు అందిస్తానన్న తుమ్మల
- ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్ట్ ఇచ్చామని స్పష్టీకరణ

**హైదరాబాద్ పెన్ పవర్:**కాళేశ్వరం ప్రాజెక్టు వివాదంలోకి తనను అనవసరంగా లాగుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అంశంపై విచారణ జరుపుతున్న కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల రాజేందర్ పూర్తిగా అవాస్తవాలు చెప్పారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో తనపై వస్తున్న ఆరోపణలపై మంత్రి తుమ్మల శనివారం

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# క్రీడను వ్యాపారంగా మార్చేసిన ఐపిఎల్

భారతదేశంలో క్రికెట్ కేవలం ఒక ఆట కాదు ၊ అది ఒక భావోద్వేగం. కానీ ఈ భావోద్వేగాన్ని భారీ లాభాల వ్యాపారంగా మార్చిన పరిణామం ఐపిఎల్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) తొలి సీజన్ నుంచి ఇప్పటిదాకా క్రీడా రంగాన్ని రూపాంతరం చేసింది. ఆటలోని నైపుణ్యాన్ని, సమర్థతను ప్రజల ముందుకు తీసుకురావడంలో ఈ లీగ్ పాత్ర మరుపురాని దానిగా నిలిచింది. కానీ, అదే సమయంలో ఆటని పూర్తిగా వ్యాపార మలుపు తిప్పిన వేదికగా మారిందన్న విమర్శలూ వ్యాపిస్తున్నాయి.

ఐపిఎల్ ఇప్పుడు ఒక ఆటపట్టిక కంటే ఎక్కువ. ఇది బిలియన్ల రూపాయల వ్యాపారం, నిత్యం మారే మార్కెట్ విలువలతో నడిచే మీడియా, బ్రాండింగ్, పౌరుషం, నైతికతల మధ్య సంఘర్షణ వేదిక. ఆటగాళ్లు ఇప్పుడు జాతీయ గర్వానికి ప్రతీకలుగా కాకుండా, వేలం పాటల్లో వేలాది కోట్ల రూపాయల విలువ గల వస్తువుల్లా మారిపోయారు. ఆటలో ప్రతిభతో పాటు ఆటగాడి బ్రాండ్ విలువ, మార్కెటబులిటీ ఆధారంగా ధర నిర్ణయించబడుతుంది. అంతర్జాతీయ ఆటగాళ్లకు గొప్ప అవకాశం అందించినప్పటికీ, దేశీయ స్థాయిలో ఆటగాళ్లను శిక్షణాబద్ధంగా పెంపొందించే దిశలో తక్కువ శ్రద్ధ పడుతోంది. క్రికెట్‌ను అభివృద్ధి పరచే కంటే, టీమ్స్‌కి స్పాన్సర్ల సంఖ్య పెరగడం, ప్రసార హక్కుల వేలం, పబ్లిసిటీ శోరగొట్టే విధానం మీదే దృష్టి. ఆటగాళ్ల జీవితం క్రీడాపరంగానే కాకుండా గ్లామర్ ప్రపంచానికి దగ్గరైంది. అంతేకాదు, మ్యాచ్ ఫిక్సింగ్, బెట్టింగ్, పేస్ షెడ్యూల్ వల్ల ఆటగాళ్ల శారీరక, మానసిక ఆరోగ్యాలపై ప్రభావం చూపిన సంఘటనలు తరచుగా వెలుగులోకి వస్తున్నాయి. అభిమానుల మధ్య విభజనలు, జాతీయ జట్టు కన్నా ఫ్రాంచైజీలపై చూపే ఆసక్తి కూడా గమనార్హం. ఇది జాతీయ క్రీడా గౌరవాన్ని సవాలు చేసే పరిస్థితికి దారి తీసే ప్రమాదం ఉంది. ఇవన్నీ చూసినపుడు, ఐపిఎల్ ద్వారా వచ్చిన మంచి అంశాలను ఉపయోగించుకుంటునే దీని దుష్ప్రభావాలపై సరైన అవగాహన కలిగించాల్సిన అవసరం ఉంది. క్రీడను ప్రోత్సహించడంలో వ్యాపారం ఒక భాగం కావచ్చు. కానీ క్రీడా స్ఫూర్తిని తారుమారు చేయడం అత్యంత ఆందోళనకరం.

అంతిమంగా, ఐపిఎల్ ఒక గొప్ప వేదిక. కానీ ఈ వేదిక మానవ విలువలను, క్రీడా నైతికతను నిలబెట్టేలా ఉండాలి. వ్యాపార వృద్ధికి తోడుగా క్రికెట్‌కు అవసరమైన నిజమైన ప్రేరణ, యువతలో క్రీడా సంస్కృతి పట్ల అభిమానం పెంచే దిశగా మారాలి. అప్పుడే ఈ లీగ్ యొక్క వాస్తవమైన విజయాన్ని మనం అర్థం చేసుకోవచ్చు.

**(సి.హెచ్.ప్రతాప్)**

# తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ నూతన కార్యవర్గం ఎన్నిక..
# ప్రెసిడెంట్‌గా సునీల్ నారంగ్

- మొదటి పేజీ తరువాయి

ఎన్నికయ్యారు. సెక్రటరీగా శ్రీధర్ వీఎల్, జాయింట్ సెక్రటరీగా చంద్ర శేఖర్ రావు.జే ఎంపికయ్యారు. బీ.సత్యన్నారాయణ గౌడ్?ను ట్రెజరర్ ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా 14 మంది ఎన్నికయ్యారు. తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సునీల్ నారంగ్ మీడియాతో మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సినిమాను ఆపే దమ్ము ఎవరికీ లేదని అన్నారు. సినీ సమస్యలపై ఒక కమిటీ వేశామని.. కమిటీ రిపోర్టు ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇండస్ట్రీలో ఆ నలుగురు అనేది ఇపుడు లేదని.. అది 10 సంవత్సరాల క్రితం ఉండేదన్నారు. సినీ ఇండస్ట్రీలో ఇప్పుడు చాలా మంది యాక్టివ్?గా ఉన్నారని చెప్పారు. సెక్రటరీ శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ.. 2016 నుంచి మేము పర్సంటేజ్ గురించి పోరాడుతున్నామని పేర్కొన్నారు. సింగిల్ స్క్రీన్ థియేటర్స్ బంద్ అని మేం ఎప్పుడు చెప్పలేదని, పవన్ కళ్యాణ్ సినిమా కోసం థియేటర్స్ అన్ని ఖాళీగా ఉంచామని తెలిపారు. జనవరి నుంచి ఇప్పటి వరకు కేవలం 3 సినిమాలే హిట్ అయ్యాయని.. ఇలావుంటే మా పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. హీరోలు రెండు సంవత్సరాలకు ఒక సినిమా చేస్తుంటే థియేటర్స్ ఎలా నడుస్తాయని ప్రశ్నించారు. హీరోలు ఎక్కువ సినిమాలు చెయ్యాలని కోరారు.

# కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల తెలిసిందే చెప్పారు

- మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా చిట్ చాట్ లో ఆసక్తికర కామెంట్స్ చేశారు కిషన్ రెడ్డి.

ఎన్డీఏ 11 ఏళ్ల పాలన పై కాంగ్రెస్ విమర్శలు చేస్తోందని..దానిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఈ సారి అసంబ్లీపై ఎగిరేది కాశాయ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు.

సోషల్ మీడియా వర్క్ షాప్ లో మాట్లాడుతూ.. పాకిస్థాన్ ఉగ్రవాదుల చేతుల్లో వందల మంది చనిపోతే కాంగ్రెస్ ఏనాడు స్పందించలేదని.. కానీ ఇప్పుడు ఈ అంశంపై విమర్శలు చేయడాన్ని తప్పుపట్టారు. పాక్ మన సైనికులని చంపితే.. ఉగ్రవాద స్థావరాలని సర్జికల్ స్ట్రైక్ పేరుతో ధ్వంసం చేశామని.. అదే విధంగా పహల్గాం లో ఉగ్రవాదులు టూరిస్ట్ లని చంపితే.. సింధూర్ పేరుతో దాడులు చేశామని చెప్పారు. రాహుల్ గాంధీ దమ్ముంటే తమను విమర్శించాలని, సైనికులని కాదని అన్నారు.

బీజేపీ సోషల్ మీడియా అసలైన వార్ చేస్తుంది:

బీజేపీ సోషల్ మీడియా పనితీరు బాగున్నట్లు చెప్పిన కిషన్ రెడ్డి.. సోషల్ మీడియా అసలైన వార్ చేస్తుందని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే.. బీజేపీ రావాలని, తెలంగాణ ను రక్షించే పార్టీ బీజేపీయేనని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీలు ప్రజలకి ఇచ్చినా హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు కిషన్ రెడ్డి. ఎన్నికలు ఎప్పుడు జరిగినా అసెంబ్లీ పై ఎగిరేది కాషాయ జెండా యేనని ధీమా వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం వివాదంలోకి నన్ను అనవసరంగా లాగుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ, "కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల రాజేందర్ అబద్ధాలు చెప్పాల్సిన అవసరం ఏమొచ్చింది? ఆయన అనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా లేక అలాంటి పరిస్థితులు కల్పించారా?" అని ప్రశ్నించారు. తప్పుడు ప్రకటనలతో ప్రజలను ఎక్కువ కాలం మభ్యపెట్టలేరని హితవు పలికారు. తన హయాంలోని సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాతే కమిషన్ వేశారని గుర్తుచేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో తాను ఛైర్మన్‌గా ఉన్న సబ్ కమిటీ ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని తుమ్మల తెలిపారు. కేవలం ప్రాణహిత

ప్రాజెక్టుపై మాత్రమే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా స్టేటస్ రిపోర్ట్ ఇచ్చామని వివరించారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసిందని, ఈ విషయంలో పూర్తి వివరాలను తాను సుమోటోగా కమిషన్ దృష్టికి తీసుకెళతానని మంత్రి ప్రకటించారు.

# నేను ఆపకుంటే భారత్, పాక్ మధ్య అణుయుద్ధం జరిగేది

భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో తాను జోక్యం చేసుకుని అణు యుద్ధం సంభవించకుండా ఆపగలిగానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యపరమైన ఒత్తిడి తీసుకురావడం ద్వారానే ఇరు దేశాల మధ్య ఘర్షణలు ఆగిపోయాయని ఆయన పేర్కొన్నారు. ఆశ్చర్యకరంగా, ట్రంప్ వాదనలకు రష్యా నుంచి మద్దతు లభించగా, భారత అధికారులు మాత్రం ఈ మధ్యవర్తిత్వ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ఈ విషయంపై తమ ఆందోళనలను నేరుగా తెలియజేశారు.

**ట్రంప్ వ్యాఖ్యలు, రష్యా సమర్థన**

శుక్రవారం ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడుతూ, డొనాల్డ్ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మీకు తెలుసా, నేను ఒక పెద్ద సమస్యను పరిష్కరించాను, దాని గురించి ప్రజలు ఎక్కువగా మాట్లాడరు, నేను కూడా ఎక్కువగా చెప్పను. కానీ భారత్, పాకిస్తాన్ మధ్య అణు సమస్యను, బహుశా అణుయుద్ధాన్ని నివారించాను. నేను పాకిస్తాన్‌తో మాట్లాడాను, భారత్‌తో మాట్లాడాను, వారికి గొప్ప నాయకులు ఉన్నారు, కానీ వారు తీవ్రంగా ఘర్షణ పడుతున్నారు, అది అణుయుద్ధానికి దారితీసేది," అని ట్రంప్ తెలిపారు. ఘర్షణలు కొనసాగితే అమెరికాతో వాణిజ్యం నిలిపివేస్తామని హెచ్చరించిన తర్వాతే ఇరు దేశాలు దాడులు ఆపాయని ఆయన వివరించారు.

**భారత్ తీవ్ర అభ్యంతరం**

అయితే, అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలు దౌత్యపరమైన ప్రతిఘటనకు దారితీశాయి. అమెరికాలో పర్యటిస్తున్న అఖిలపక్ష ప్రతినిధి బృందానికి

నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ట్రంప్ మధ్యవర్తిత్వ వాదనలను అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వద్ద నేరుగా ప్రస్తావించినట్లు తెలిపారు. "ఉపాధ్యక్షుడు వాన్స్‌తో సమావేశం అద్భుతంగా, చాలా స్పష్టంగా జరిగింది. మధ్యవర్తిత్వం అనే ఈ ప్రశ్నకు మా వైఖరిని స్పష్టంగా తెలియజేశామని నేను భావిస్తున్నాను, ఉపాధ్యక్షుడు వాన్స్ మా వాదనలను పూర్తిగా అర్థం చేసుకున్నారు," అని థరూర్ వివరించారు.

# రాజీవ్ స్వగృహ ఆస్తుల అమ్మకానికి ప్రభుత్వం పచ్చజెండా

- మొదటి పేజీ తరువాయి

ఈ నెల 20వ తేదీ నాటికి విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయంపై గృహనిర్మాణ బోర్డు కమిషనర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మొత్తం 11 ప్రాంతాలలో నిర్మాణం పూర్తయిన, పాక్షికంగా పూర్తయిన అపార్ట్‌మెంట్లు, ఓపెన్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు, హౌసింగ్ బోర్డు పరిధిలోని మరో 4 ప్రాంతాల్లో ఉన్న ఓపెన్ ప్లాట్లు, ఇతర ఖాళీ స్థలాలను కూడా బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఆయన వివరించారు.

ప్రభుత్వం చేపట్టనున్న ఈ విక్రయాల ద్వారా ఎలాంటి వివాదాలు లేని, స్పష్టమైన యాజమాన్య హక్కులు కలిగిన ఆస్తులను కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది మంచి అవకాశమని కమిషనర్ గౌతమ్ అభిప్రాయపడ్డారు.

# పాకిస్థాన్, భారత్‌లను ఒకేలా చూస్తామంటే అంగీకరించేది లేదు!

- మొదటి పేజీ తరువాయి

దుష్టులను, బాధితులను ఒకే గాటన కట్టలేమని ఆయన స్పష్టం చేశారు. బ్రిటన్ విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ లామీతో ఢిల్లీలో సమావేశమైన సందర్భంగా జైశంకర్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని బ్రిటన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించినందుకు జైశంకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఉగ్రవాదాన్ని మేం ఏమాత్రం ఉపేక్షించం. ఈ విషయంలో భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తోంది. చెడు చేసేవారిని, ఆ చెడు వల్ల నష్టపోయిన బాధితులను ఒకేలా చూస్తామంటే మేం దాన్ని ఎప్పటికీ అంగీకరించం. ఈ విషయాన్ని మా భాగస్వామ్య దేశాలన్నీ అర్థం చేసుకోవాలని

కోరుకుంటున్నాం" అని అన్నారు. ఈ భేటీలో భారత్–బ్రిటన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యపరమైన అంశాలపై ఫలవంతమైన చర్చలు జరిగాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై నేతలు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

సోనియా గాంధీకి అస్వస్థత..

# హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు

- మొదటి పేజీ తరువాయి

తీసుకువచ్చారని, ఆమెకు పూర్తి వైద్య పరీక్షలు నిర్వహించామని ఐజీఎంసీ ఆసుపత్రిలోని ఒక సీనియర్ వైద్యుడు వెల్లడించారు. సోనియా గాంధీకి రక్తపోటు కొద్దిగా ఎక్కువగా ఉన్నప్పటికీ.. ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు. సోనియా గాంధీకి చికిత్స అందిస్తోన్న ఆసుపత్రి వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. సోనియా గాంధీ అస్వస్థతకు గురైనట్లు తెలియడంతో ఉనా పర్యటనలో ఉన్న హిమాచల్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు తన పర్యటనను ముగించుకుని సిమ్లాకు తిరిగి వచ్చారు. సోనియా అస్వస్థతకు గురైనట్లు తెలియడంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు గురయ్యారు. ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడించడంతో శాంతించారు. సోనియా గాంధీ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేస్తున్నారు.

# ప్రాజెక్టు డిజైన్ పూర్తిగా కేసీఆర్ వ్యక్తిగత నిర్ణయం

- మొదటి పేజీ తరువాయి

జరుగుతున్న ప్రచారం నూటికి నూరు శాతం అబద్ధమని ఆయన ఖండించారు. ఈటల ఎప్పుడూ నిజాన్ని నిర్భయంగా చెప్పే వ్యక్తని కొనియాడారు. "గులాబీ జెండా అందరిది, ఏ ఒక్కరి సొత్తు కాదు" అన్నందుకే ఈటలను బీఆర్ఎస్ పార్టీ నుంచి తరిమేశారని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో కేసీఆర్ ఏది చెబితే దానికి తలూపే ఇంజినీర్లు ఉండేవారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపణలు వస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. తాము అధికారంలోకి వస్తే ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును పూర్తిచేసి, నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో గొప్పలు చెప్పారని అన్నారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా చేవెళ్లకు ఒక్క చుక్క నీరు కూడా రాలేదని ఆయన ఆరోపించారు. మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద చేప ప్రసాదం టోకెన్ కోసం ఎగబడ్డ జనం

- మొదటి పేజీ తరువాయి

ప్రకటించారు. దీంతో టోకెన్ల కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్దకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. టోకెన్స్ పంపిణీ ఆలస్యం కావడంతో క్యూలైన్లో పబ్లిక్ అసహనం వ్యక్తం చేశారు. టోకెన్ల పంపిణీ ఇంకా ఎప్పుడు స్టార్ట్ చేస్తారంటూ నిలదీశారు. ఉదయం నుంచి వేచి చూసి ఓపిక నశించిన జనం.. టోకెన్ల పంపిణీ స్టార్ట్ చేయడంతో ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో అక్కడ కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. వేల మందికి కేవలం రెండు కౌంటర్లే ఏర్పాటు చేయడంతో జనం ఇబ్బందులు పడ్డారు. మరోవైపు నాంపల్లిలో ఒక్కసారిగా భారీ వర్షం కురువడంతో టోకెన్ల పంపిణీ వద్ద ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి.

కాగా, చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈనెల 8న జరిగే చేప ప్రసాద పంపిణీకి తరలివచ్చేవారి కోసం గ్రేటర్?ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనున్నది. మృగశిర కార్తె సందర్భంగా 8, 9 తేదీల్లో బత్తిన కుటుంబం ఎగ్జిబిషన్?గ్రౌండ్?లో చేప ప్రసాదం పంపిణీ చేస్తుంది. దీని కోసం వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో అస్తమా బాధితులు తరలివస్తారు. వీరికి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నది. 8వ తేదీన 60 , 9వ తేదీన 80 బస్సులు నడపనున్నట్టు అధికారులు తెలిపారు. సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి రైల్వే స్టేషన్లతో పాటు జేబీఎస్, ఎంజీబీఎస్, నాంపల్లి, కోఠి, ఈసీఐఎల్?క్రాస్?రోడ్స్?, శంషాబాద్?ఎయిర్?పోర్ట్? తదితర ప్రాంతాల నుంచి బస్సులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. గ్రేటర్?లోని 14 డిపోల నుంచి 80 బస్సులు, ఎయిర్?పోర్ట్?నుంచి 60 బస్సులు నడపనున్నట్టు చెప్పారు. ఈ ప్రత్యేక బస్సుల్లో కూడా నార్మల్? రేట్లనే వసూలు చేస్తామని, ప్రయాణికుల సంఖ్యను బట్టి అదనపు బస్సులు నడిపే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## విధి నిర్వహణలో ఉన్న లేడీ ఎస్సైపై దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం జిల్లా కల్లూరు చౌదరి హొటల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. హొటల్ సిబ్బందితో రాము అనే వ్యక్తి వాగ్వాదానికి దిగాడు. మహిళా ఎస్సై హొటల్ వద్దకు చేరుకుని సర్ది చెప్పే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో రాముపై చెయ్యి చేసుకుంది. వెంటనే రాము ఎస్సై ను బలంగా నెట్టేసాడు. పోలీసులు రాముతో పాటు అతడి అనుచరులను అదుపులోకి తీసుకున్నారు.

## చింతలపూడి మండలంలో,ఎమ్మెల్యే పల్లె నిద్ర

**హైదరాబాద్ పెన్ పవర్:** చింతలపూడి మండలంలో నాగిరెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి కూటమి తలపెట్టిన పల్లె వెలుగు– స్వర్ణగ్రామం పథకంలో భాగంగా గ్రామాభివృద్ధిని ప్రోత్సహించేందుకు చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు, ప్రజలు ఆకర్షించేలా నాటక ప్రదర్శనలు నిర్వహించారు.

## మూడు రోజులుగా సెర్చ్ ఆపరేషన్.. మరో ఇద్దరు మావోయిస్టుల హతం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లా నేషనల్ పార్కులో ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. గత 3 రోజులుగా ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. కాగా ఇదే ఏరియాలో గురువారం మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత తెంటు లక్ష్మీనరసింహ అలియాస్ గౌతమ్, నిన్న మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు అడెల్లు అలియాస్ భాస్కర్ హతమయ్యా రు.

## పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం

**– 51 రోజులుగా పాఠశాల ఎదుట దీక్ష**

**– స్పందించని ప్రజా ప్రతినిధులు–అధికారులు**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆమె ఒక సోషల్ వర్కర్. గ్రామంలో ఏ సమస్యలున్నా పరిష్కరించడానికి ముందుంటారు. ఆమె వల్లూరి శ్రీవాణి, సోషల్ వర్కర్,కేశవరం గ్రామం. శ్రీవాణి తన స్వార్థం కోసం,ప్రభుత్వ పథకాల కోసం నిరహారదీక్ష చేపట్టలేదు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట రూరల్ మండలం మేజర్ గ్రామ పంచాయితీ ఐన కేశవరం గ్రామంలో 8.62 ఎకరాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చుట్టూ రక్షణ గోడ(ప్రహారీ) గోడను నిర్మించాలనీ గత 51 రోజులుగా ఒంటరిగా రిలే నిరహార దీక్ష చేపట్టారు. ప్రతీ రోజూ ఉదయం నుంచీ సాయంత్రం వరకూ సత్యాగ్రహం గాంధీ మార్గంలో చేపట్టడం విశేషం. ఎన్నికల ముందు శాసనసభ్యుడు చేసిన హామీ అమలు చేయాలనీ తాను గత 51 రోజులుగా ఈ దీక్ష చేపట్టాననీ సోషల్ వర్కర్ వల్లూరి శ్రీవాణి పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు



**హైదరాబాద్ పెన్ పవర్:** తాండూర్ మండలంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.. ఐబి, తాండూర్ తదితర ఏరియాలోని మసీదుల్లో నమాజులు చేసిన ముస్లింలు ఒకరికొకరు బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ ముస్లిం భాయి భాయి అని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి బక్రీద్ పండుగ ప్రతీక అని ముస్లిం సోదరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా, ఎంపిటిసి సిరంగి శంకర్,కాంగ్రెస్ పార్టీ మండల్ యూత్ అధ్యక్షుడు పెట్టెం విష్ణు కళ్యాణ్,మైనార్టీ నాయకులు జుబైర్,ఆదాం ఖాన్,సర్వర్,లు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## ఈ ఏడాది నుంచే విద్యార్థులకు అందుబాటులోకి రానున్న బాలుర గురుకుల పాఠశాల

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషితో ఈ విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు తొట్లపల్లె నందలి బాలుర గురుకుల పాఠశాల అందుబాటులోకి రానున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలిపారు శనివారం పలు శాఖలకు సంబంధించిన అధికారులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం బాలుర పాఠశాలలో సందర్శించారు ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ మా ప్రియతమ నేతమైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండలం తొట్లపల్లె నందలి డాక్టర్.బి. ఆర్. అంబేద్కర్ మహా గురుకులం బాలురు స్కూల్ ను సందర్శించి అక్కడ చేపట్టవలసిన అభివృద్ధి పనుల కొరకు సంబంధిత అధికారులతో చర్చించామని మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బా రెడ్డితెలిపారు పాఠశాల నందు కావాల్సినటువంటి విద్యుత్ సరఫరా, రోడ్లు, క్రీడా మైదానం మరియు నీటి సౌకర్యం తదితర పనులు వెంటనే ప్రారంభించి ఈ నెల 12 వ తేదీలోపు పూర్తి చేయవలసినదిగా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే గారు ఆదేశించారని ఆయన తెలిపారు ఈకార్యక్రమంలోవిద్యుత్ శాఖ ఉన్నతాధికారులు మైదుకూరు AD శ్రీకాంత్, బద్వేల్ AD కుళాయప్ప , పంచాయతీరాజ్ DE మధు, కాంట్రాక్టర్ సందీప్, ప్రిన్సిపాల్ ఉమ మహేష్ మరియు టీడీపీ నాయకులు నాగయ్య, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ

**హైదరాబాద్ పెన్ పవర్:** త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం శారదా నగర్, రామగుండం, ఫోరిక్లయిన్ ఈద్గాలల్లో జరిగిన బక్రీద్ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు చేశారు.. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బక్రీద్ అనేది త్యాగానికి, విశ్వాసానికి, అల్లాహ్‌కి విధేయతకు ప్రతీక. ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికి నిస్వార్థత, ధైర్యం, భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది. ఈ పండుగ సారాంశం మనం పంచుకునే ప్రేమలో, సహనంలో, మానవత్వంలో ఉంటుంది.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోంది. ఆయన దృష్టిలో ప్రతి మతస్తుడూ సమానంగా గౌరవించబడతాడు. మైనారిటీల కోసం విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో అనేక పథకాలు తీసుకొచ్చారు. ముస్లిం సోదరులకు కావలసిన మౌలిక వసతులు, మసీదు అభివృద్ధి, గురుకుల పాఠశాలలు ప్రభుత్వం ప్రాధాన్యతగా చూస్తోందాని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.

రామగుండం నియోజకవర్గంలో ఉన్న ఈద్గాలు కాబ్రస్థాన్ ల అభివృద్ధికి సింగరేణి నుండి 95లక్షలు, ప్రభుత్వం నుండి 4 కోట్ల 11లక్షల రూపాయల నిధులు విడుదల చేపించడం పట్ల ముస్లిం సోదరులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు అధ్యక్షులు తదితరులున్నారు



# నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత

**హైదరాబాద్ పెన్ పవర్:** వివిధ వృత్తులలో పని చేస్తున్న ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం చేపట్టిన 5000 మందితో ప్రత్యేక యోగా కార్యక్రమం శనివారము కాకినాడ మెయిన్ రోడ్డు టూ టౌన్ పోలీస్ నుంచి ఎల్ఐసీ బిల్డింగ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈయోగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, అడిషనల్ ఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు, పాడా పీడీ చైత్ర వర్షిణి, కాకినాడ ఆర్డీవోఎస్.మల్లిబాబు తదితరులు యోగాసనాలు సాధన చేశారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లాలో గత నెల మే 21 నుంచి ఈ నెల 21 వరకు నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నమన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి ఇప్పటివరకు 8.5 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో శనివారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాల ఉపాధ్యాయులతో భారీ స్థాయిలో యోగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 7 వేల మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ యోగ సాధన కేవలం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు వరకు మాత్రమే పరిమితం కాకుండా నిత్య జీవితాల్లో యోగాను ఒక భాగం చేసుకోవాలన్నారు. యోగాను రోజు సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతోపాటు వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న వారు మరింత సమర్థతతో విధులు నిర్వర్తించేందుకు యోగ దోహద పడుతుందని ఆయన తెలిపారు. జిల్లా అంతటా ఈ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతొందని తెలిపారు. జూన్ 21న జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో యోగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకుని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రోజు జరిగిన యోగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులను ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా అధికార యంత్రాంగానికి పూర్తి సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరం మాట్లాడుతూ..మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంల్లో భాగస్వామ్యం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్క పౌరుడికి ఆరోగ్యం చాలా అవసరమని, నిత్యం వివిధ రకాల మందులు వాడుతూ ఆరోగ్యం పాడు చేసుకోకుండా యోగ సాధన చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. గౌరవ దేశ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో దృఢ సంకల్పంతో యోగ కార్యక్రమాలు నిర్వహించుకోవడం శుభ పరిణామని ఆయన తెలిపారు. యోగ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో అత్యంత ప్రతిష్టంగా నిర్వహిస్తున్న జిల్లా అధికార యంత్రాంగాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర మంతట పండుగ వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి.. పరిశుభ్రత, పచ్చదనం వంటి కార్యక్రమాలతో పాటు అందరి ఆరోగ్యంపైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తు యోగాంధ్ర కార్యక్రమం కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రాచీన కాలం నుంచి భారతదేశంలో యోగాకు ప్రత్యేక స్థానం ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ గుర్తు చేశారు. మన పూర్వీకులు యోగాను సాధన చేయడం ద్వారానే ప్రశాంతమైన జీవనాన్ని గడిపారన్నారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకుని మనం కూడా యోగా సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె తెలిపారు.

కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగ డే సందర్భంగా మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా గురించి గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలనేది గౌరవ ముఖ్యమంత్రి ఉద్దేశమని ఆయన తెలిపారు. రోజువారి దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని దాని నుంచి బయటపడడానికి యోగ తప్పనిసరి అన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాలుగా చేస్తున్న యోగవల్ల 80 సంవత్సరాలు అయిన కూడా ఇంకా ఎంతో ఎనర్జిటిక్ గా పనిచేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షకులు రామానంద అందరిచేత ప్రజలు, అధికారులు, యువత మహిళలతో ఆసనాలు సాధన చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆయుష్ వైద్య అధికారి అలీ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 500 మంది జనాభా 3 కిలోమీటర్ల దూరం ఉంటేనే కొత్త పంచాయితీ.

**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్త పంచాయతీల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తున్నది గత ప్రభుత్వం ఇష్టమొచ్చినట్లు పంచాయతీలు ఏర్పాటు చేయడంతో ఎన్నో సమస్యలు వస్తున్నాయని ఆరోపిస్తున్నది.

ఈ మేరకు కొత్త పంచాయతీల ఏర్పాటుకు పక్కా గైడెన్స్ రూపొందించి ముందుకెళ్లాలని నిర్ణయించింది. ప్రధానంగా 500 కంటే తక్కువ జనాభా ఉన్న పల్లెలను పంచాయతీలుగా మార్చడంతో ప్రభుత్వానికి అదనపు భారమే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆఫీసర్లు చెప్తున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్త పంచాయతీల ఏర్పాటు కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధుల నుంచి ప్రభుత్వానికి పెద్దసంఖ్యలో ప్రతిపాదనలు వచ్చాయి. కొత్త పంచాయతీలు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల టైమ్లో హామీ ఇచ్చినట్లు నేతలు చెప్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై వీళ్లంతా ఒత్తిడి తీసుకొస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పంచాయతీల కోసం 250 వరకు పంచాయతీరాజ్శాఖకు దరఖాస్తులు వచ్చాయి. అప్లికేషన్లతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫార్సు లేఖలు కూడా జతచేసి ఉన్నాయి. దీనిపై పంచాయతీ రాజ్యాధి అధికారులు క్షేత్రస్థాయి నుంచి వివరాలు తెప్పించారు. చాలా దరఖాస్తులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లేకపోవడంతో పెండింగ్ లో పెట్టినట్లు తెలిసింది.

3 కిలో మీటర్ల దూరం ఉండాలి:

రాష్ట్రంలో ప్రస్తుతం 12,777 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్త పంచాయతీల కోసం సుమారు 250 దరఖాస్తులు రాగా.. అందులో 37 గ్రామాల్లో మాత్రమే 500 జనాభా ఉన్నట్లు తేలింది. మిగిలిన గ్రామాల్లో 500లోపు జనాభా ఉంది. వికారాబాద్ జిల్లాలోని ఓ నియోజకవర్గంలో కేవలం 90 కుటుంబాలు ఉన్న ఓ పల్లెను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని అక్కడి ఎమ్మెల్యే సిఫార్సు లేఖ పంపినట్లు తెలిసింది.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలంటే కనీసం 500 జనాభా ఉండాలని, పల్లెకు, పల్లెకు మధ్య 3 కిలో మీటర్ల దూరం ఉండాలని పంచాయతీరాజ్ చట్టంలో స్పష్టంగా ఉంది. దీంతో ఇలాంటి దరఖాస్తులను పెండింగ్ లో పెట్టారు. త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కొత్త పంచాయతీల ఏర్పాటు సాధ్యం కాదని పంచాయతీరాజ్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## వనపర్తి లో భక్తిశ్రద్ధల మధ్య బక్రీద్

**త్యాగానికి ప్రతిరూపం బక్రీద్ పండుగ**

**షేక్ జహంగీర్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**హైదరాబాద్ పెన్ పవర్:** జిల్లా కేంద్రంలో శనివారం భక్తిశ్రద్ధల మధ్య బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈదుగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ బక్రీద్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమితి మాజీ వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ వక్ఫ్ ఆస్తుల రక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్ కు ప్రత్యేక శుభాకాంక్షలు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రంజాన్ పండుగ తర్వాత వచ్చే అతిపెద్ద పండుగగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని ఈ పండుగ త్యాగానికి ప్రతిరూపకంగా ప్రవక్త ఆదేశం ప్రకారం ముస్లింలు ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ఈ పండుగ కుర్బానీ పేద ప్రజలకు ఆహారం అందిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ బక్రీద్ పండుగ సందర్భంగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## కాంక్రీట్ పిక్కలో మృతదేహం

**హైదరాబాద్ పెన్ పవర్:** పెందుర్తి మండలం లో దారుణం జరిగంది. ముదపాక జగనన్న కాలనీలోఇంటి నిర్మాణం కోసం వేసిన కాంక్రీట్ పిక్క కుప్పలో వ్యక్తి మృతదేహం లభ్యం అయింది.


జగనన్న కాలనీ నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో కాంక్రీట్ పిక్క కుప్పలో మృతదేహం లభ్యం కాగ, పెందుర్తి పోలీసులు క్లూస్ టీం ఘటనా స్థలం చేరుకున్నారు. మృతుడు విజయనగరం జిల్లా నల్లబంద గ్రామానికి చెందిన పక్కి సూరి (50) గా స్తానికులు గుర్తించారు. సూరి గత మూడు రోజుల నుండి కనబడలేదని స్థానికులు, కుటుంబ సభ్యులు చెబుతున్నారు. శనివారం కాంక్రీట్ పిక్క కుప్ప నుండి దుర్వాసన రావడంతో స్థానికులు జెసిబి ద్వారా పిక్క పై భాగాన్ని తొలగించగా మృతదేహం బయటపడింది.

కాంక్రీట్ పిక్క మీద రాత్రి సమయంలో వ్యక్తి పడుకొని ఉంటుండగా లారీతో వెనుక నుండి పిక్కని అన్లోడ్ చేసి ఉండొచ్చన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు.

# భూ భారతిలో భూ మిత్ర ఆప్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు మండలాల్లో సేవలు ప్రారంభమయ్యాయి. అయితే ఈ కొత్త పోర్టల్ లో 'భూమిత్ర' అనే కొత్త సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.తెలంగాణలో వ్యవసాయ భూముల నిర్వహణకు భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు మండలాల్లో ఈసేవలు ప్రారంభమయ్యాయి. దీని ఆధారంగానే రిజిస్ట్రేషన్ల ప్రక్రియతో పాటు పలు సేవలు అందుతున్నాయి.తాజాగా ఈ పోర్టల్ కు సంబంధించి ప్రభుత్వం మరో కొత్త అప్డేట్ ఇచ్చింది. పోర్టల్ లో భూ మిత్ర ఆప్షన్ అందుబాటులోకి వచ్చినట్లు తెలిపింది. ఈ ఆప్షన్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలను పొందవచ్చు.ఆ ఆప్షన్ ద్వారా%ా% భూ భారతిలో యూజర్లు అడిగే ప్రశ్నలకు అప్పటికప్పుడు సమాధానమిచ్చేలా ఈ చాట్ బాట్ పని చేస్తుందని ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.రైతులు ప్రాథమికంగా ఇచ్చే వివరాలతో సరైన సమాచారం ఇవ్వడానికి ఈ భూ మిత్ర ఉపయోగపడుతుందని ప్రభుత్వం వెల్లడించింది. హెల్ప్ డెస్క్ కింద ఈ చాట్‌బాట్(భూ మిత్ర)ను వినియోగించనున్నారు.ప్రాసెస్ ఇలా%ా.

%ఈ సేవలను పొందటానికి ముందుగా https://bhubharati.telangana.gov (తెలంగాణ భూ భారతి) వెబ్ సైట్ లోకి వెళ్లాలి. హోం పేజీలో చివర్లో కనిపించే భూమిత్ర ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ప్రాథమికంగా ఇక్కడ కొన్ని ప్రశ్నలు ఉంటాయి.. అవి కాకుండా ఇంకా ఏమైనా ప్రశ్నలు కూడా అడగొచ్చు. టైప్ చేసి సెండ్ చేస్తే%ా% వెంటనే మీకు రిప్లే వస్తుంది.




తద్వారా భూముల వివరాలు, లావాదేవీల నిర్వహణలో వచ్చే సందేహాలను నివృత్తి చేసే అవకాశం ఉంటుంది.ఇక తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి పోర్టల్ లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలను తెలుసుకునే సేవలు అందుబాటులో ఉండేలా రూపకల్పన చేశారు. వీటి ఆధారంగా సులభంగా భూ వివరాలను పొందవచ్చు.భూ భారతి పోర్టల్ సమస్యలు, విచారణ కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను తెలంగాణ సర్కార్ అందుబాటులోకి తీసుకువచ్చింది. పోర్టల్ లో తలెత్తే సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు వీలుగా 9140 – 29313999 నెంబర్ ను ప్రారంభించింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య భూ భారతి టోల్ ఫ్రీ నెంబర్ సేవలను పొందవచ్చు.

# రోహిణి తర్వాత మాడు పగులుతోంది...

**హైదరాబాద్ పెన్ పవర్:**
రోహిణి కార్తె తన ప్రభావాన్ని చూపుతుంది. అకాల వర్షాలు, నైరుతి రుతు పవనాలు ముందుగానే రావడంతో ఈ ఏడాది రోహిణి కార్తెను తప్పించుకున్నట్లే అనుకున్నప్పటికీ కానీ రివర్స్ కొడుతుంది. నైరుతి రుతుపవనాల గమనం మందగించింది. దీంతో ఉక్కపోతతో పాటు గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వర్షాలు పడటం వల్ల మరింత ఉక్కపోత, తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ చల్లటి వాతావరణంతో ఉన్న రెండు తెలుగు రాష్ట్రాలు ఇప్పుడు వేడిమితో ఉడికెక్కిపోతున్నాయి. మరో వారం రోజుల పాటు ఇలాంటి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ కేంద్రం అధికారులు స్పష్టం చేశారు. పగటి వేళ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ లో పగటి ఉష్ణోగ్రతలు నలభై డిగ్రీలు దాటే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్టంగా రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపింది. నైరుతి రుతుపవనాలు చిన్న బ్రేక్ తీసుకున్నట్లు కనపడుతుంది. మళ్లీ రెండు తెలుగు రాష్ట్రాలు వేడెక్కాయి. దక్షిణ భారతదేశంతో పాటు ఈశాన్య రాష్ట్రాల వద్ద నైరుతి రుతుపవనాల కదలికలు ఆగిపోయినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ప్రభావంతో పగటి వేళ గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండమే నైరుతి రుతుపవనాల కదలికలు నిలిచిపోయినట్లు వాతావరణ కేంద్ర తెలిపింది. ... అందువల్లనే పొడిగాలులతో పాటు ఉక్కపోత ఎక్కువగా ఉంటుంది. అయితే మరో వారం రోజుల పాటు ఇలాంటి పరిస్థితులుంటాయని వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలోనూ అనేక ప్రాంతాల్లో నలభై డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రధానంగా నల్లగొండ, ఖమ్మం, మహబూబ్ నగర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పింది. అయితే కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడతాయని కూడా వాతావరణ కేంద్రం తెలిపింది. పగటి వేళ గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు సాయంత్రానికి చిరుజల్లులు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో విద్యుత్తు వాడకం పెరిగింది. ఏసీ, ఫ్యాన్ల వాడకం కూడా గత మూడు రోజుల నుంచి పెరగిందని ట్రాన్స్ కో అధికారులు తెలిపారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారేనా!

**గోదావరిఖని :** తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారేనా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరి ఒక తాటి మీదికి తెచ్చి వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉద్యోగ భద్రత కలిగిస్తానని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భరోసా కల్పించారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పట్టించుకోవడంలేదని ఉద్యోగులు మనోవేదన గురి అవుతున్నారు.

**ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్.**

ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ భద్రత తో పాటు కుటుంబ సభ్యులందరికీ ఇ. స్. ఐ, పిఎఫ్ వంటి సదుపాయాలు వర్తిస్తాయి. అలాగే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలన జీతభత్యాలు కూడా పెరుగుతాయని, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్లో అక్కడి ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలన వారికి ఉద్యోగ భద్రత తో పాటు అక్కడి ప్రభుత్వం అన్ని సదుపాయాలు అందిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులంతా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేడుకుంటున్నారు.

**ప్రభుత్వ కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులబెట్టి చాకిరి శ్రమదోపిడి.**

ప్రభుత్వ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులే వారితో రోజు 14 గంటలు పని చేయించుకుంటూ చెమదోపిడి గురి అవుతున్నారు. . ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో సమయపాలన లేకుండా పై అధికారులు వారితో పని చేయించుకోవడం కాకుండా వారిని సూటి పోటీ మాటలతో చులకనగా చూడడం వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పై అధికారులతో మానసిక వేదన గురవుతున్నారని అంటున్నారు.

**ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారేనా!**

తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంవత్సరాలకు కొద్ది చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారుతాయా! మాకు రోజులు వస్తాయా అంటూ ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద మనసు తో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలని ఉద్యోగులంతా వేడుకుంటున్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆదుకోవాలి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. వివిధ ప్రభుత్వ కార్యాలయంలో సుమారు 4 లక్షలకు పైన విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కొని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**హైదరాబాద్ పెన్ పవర్:** పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. కమలాపూర్, నాగారం, ఆజంనగర్, నందిగామ, పంబాపూర్, దూదేకులపల్లి, గొల్లబుద్దారం, రాంపూర్, ఆముదాలపల్లి, కొంపల్లి, గుడాడ్ పల్లి, గొర్లవీడు, వజినేపల్లి, నేరేడుపల్లి, ఎస్.యం కొత్తపల్లి, మోరంచపల్లి, శ్యాంనగర్ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సభా వేదికలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం రూ.22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నిరోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ... గత పదేళ్లుగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు ఇళ్లు మంజూరు కాలేదని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

**కమలాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ పోస్టర్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే..**

రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు విద్యాశాఖ ఈరోజు నుండి 19వ తేదీ వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాగా, ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కమలాపూర్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ నెల 19వరకు ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఆ కార్యక్రమాలను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేష్



**హైదరాబాద్ పెన్ పవర్:** త్యాగం, అనురాగం, దాన గుణాలను పెంపొందించే పండుగ ఈద్ అల్ అదా (బక్రీద్) సందర్భంగా మంత్రి లోకేష్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. నిస్వార్థమైన ఆత్మీయ అనుబంధాలను వ్యాపింపజేయడమే బక్రీద్ పండుగ ముఖ్యోద్దేశం. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రవక్త ఇబ్రహీం త్యాగ నిరతిని స్మరించుకుందామని అయన అన్నారు.

## చంద్రపల్లిలో బడిబాట కార్యక్రమం

**హైదరాబాద్ పెన్ పవర్:** తాండూర్ మండలంలోని చంద్రపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి, 5 సంవత్సరాలు పైబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన విద్య, మరియు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారు తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమం వల్ల గ్రామంలో విద్య కోసం ప్రజలలో మరింత ఆసక్తి పెరిగింది, మరియు ప్రభుత్వ పాఠశాలలకు ఉన్న విద్యార్థుల సంఖ్య పెరగాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద,పాఠశాల చైర్మన్ పెంద్యాల చంద్రకళ,పిల్ల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్.. ఎమ్మెల్యే గండ్ర

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈద్ ఉల్–అధా (బక్రీద్) పర్వదినం సందర్భంగా శనివారం ముస్లిం సోదరులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ, గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఈద్గా లల్లో జరిగిన బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం బక్రీద్ పండుగ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని బక్రీద్ తెలుపుతుందన్నారు. బాంబులగడ్డ, చెల్పూర్ ఈద్గా లల్లో వివిధ అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు ఉన్నారు.

## శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీనగర్ కాలనీ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి నూతన కమిటీని దేవాదాయశాఖ ప్రకటించిన నేపథ్యంలో కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రమాణ స్వీకారం చేశారు. 15 మంది సభ్యులతో కూడిన కమిటీని దేవాదాయ శాఖ ప్రకటించినట్లు ఆలయ ఈవో శ్రీనివాసశర్మ తెలిపారు. సభ్యులతో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ మధు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులుగా ఎన్. దినేష్ కుమార్, ఉన్నం సుబ్బారావు, గొంటి నర్సింగ్యాదవ్, గొట్టిపర్తి శరత్ బాబు, సిపిరి అర్జున్ యాదవ్, జి.కళ్యాణి, కటకం రాజేష్, యల్వర్తి జగదీష్, మోట విజయ్కుమార్, కె. లక్ష్మణ్, ఎక్స్ అఫిషియో మెంబర్ ఆలయ ప్రధాన అర్చకులు మురళీధర శర్మ నియమితుల య్యారు. త్వరలోనే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకుంటుమని కమిటీ సభ్యులు తెలిపారు.

## తాండూరులో ఘనంగా బక్రీద్ వేడుకలు

**హైదరాబాద్ పెన్ పవర్:** త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఆనందోత్సవాలతో నిర్వహించుకున్నారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకుని తాండూరు నియోజకవర్గంలోని ఈద్గాల్లో వారు ప్రత్యేక ప్రార్థనలు చేసి, బక్రీద్ విశిష్ఠత గురించి వివరించారు.

ఈద్ – ఉల్ – జిహా (బక్రీద్) సందర్భంగా తాండూరు పట్టణంలోని చెనెగేషపూర్ ఈద్గాకు ముస్లింలు తరలి వచ్చి సామూహిక ప్రార్థనలు చేశారు. చిన్నా పెద్ద తేడా లేకుండా సామూహిక ప్రార్థనలకు హజరయ్యారు. చెనెగేషపూర్ రోడ్డులోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్‌లు ముస్లింలను ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## కైకలూరు గ్రామ పంచాయతిలో 8 కోట్ల అవినీతి

**హైదరాబాద్ పెన్ పవర్:** కైకలూరు గ్రామ పంచాయతీలో ఎనిమిదో వార్డు సభ్యుడు మేడూరి నాంచారయ్య తదితర పాలకవర్గ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ చేసిన జిల్లా పంచాయతీ అధికారులు, 8 కోట్ల పైచిలుకు అవినీతి జరిగినట్టు నిర్ధారించినట్టు కైకలూరు పాలకవర్గ సభ్యులు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు గ్రామపంచాయతీలలో ఇంత మేర ఎక్కడా అవినీతి జరిగి ఉండలేదని వారు అన్నారు. అవినీతి జరిగిన ఎనిమిది కోట్ల రూపాయలు రికవరీ చేసి పంచాయతీకి జమ చేసేలాగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు .

కైకలూరు గ్రామపంచాయతీలో అవినీతి నేటికీ ఆగలేదని ప్రస్తుత కార్యదర్శి అవినీతి హెచ్ మీరిందని అన్నారుఅక్రమ కట్టడాల నిర్మాణంలో భారీ స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుల జీతాల చెల్లింపు సత్వరం చేయాలని లేనియెడల పాలకవర్గ సభ్యులందరూ పారిశుధ్య కార్మికుల జీతాల చెల్లింపు కోసం ఆమరణ నిరాహార దీక్ష కూడా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కెవిఎన్ఎం నాయుడు మంచి కంటి శ్రీనివాసరావు బిరుదు గడ్డ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## జూలై నెలలో కొత్త మున్సిపాల్టీకి ఎన్నికలు

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఈ నెల చివరి వారం లేదా జులై తొలి వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. జిల్లా, మండల పరిషత్తులంటే ఎంపీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన, జెడ్పీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన ముగిసింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విషయానికి వస్తే చాలా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం జనవరి 26, 2025న ముగిసింది. కొన్నింటికి 2021లో ఎన్నికలు జరిగాయి. వాటి పదవీకాలం ఇంకా ఉంది. ఈ పదవీకాలం ముగిసిన స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల ద్వారా పాలన సాగుతోంది. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు కొన్ని మున్సిపాలిటీలకు 2021లో ఎన్నికలు జరిగాయి. వీటి పదవీకాలం 2026లో ముగియనుంది.తెలంగాణలో 12,991 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు. అంతకు ముందు 12,769 పంచాయతీలు ఉండేవి. జిల్లాకో జిల్లా పరిషత్తు ఉంటుంది కాబట్టి, తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 33 జిల్లా పరిషత్తులు ఉంటాయి. వీటి పాలనా ప్రతినిధులుగా 33 మంది జెడ్పీటీసీలు ఉన్నారు. తెలంగాణలో 620 మండలాలు ఉన్నాయి. వీటికి మండల పరిషత్తు ఉంటుంది. వీటికి పాలనా ప్రతినిధులుగా 620 ఎంపీటీసీలు ఉన్నారు. తెలంగాణలో కొత్తగా 12 మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారు. వీటికి కలుపుకుంటే 153కు పెరుగుతుంది. ప్రస్తుతం 131 మున్సిపాలిటీలు ఉన్నాయి.తెలంగాణలో కొత్తగా ఏర్పడిన/ప్రతిపాదించబడిన మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి. ఈ వివరాలు ఇటీవల వచ్చిన వార్తలు మరియు ప్రభుత్వ ప్రకటనల ఆధారంగా ఉన్నాయి, కొన్నింటికి సంబంధించిన తుది నోటిఫికేషన్లు ఇంకా వెలువడాల్సి ఉండవచ్చు.

**కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఇవే**

తెలంగాణలో ప్రస్తుతం 13 కార్పొరేషన్లు ఉండగా, కొత్తగా మూడు మున్సిపాలిటీలను కార్పొరేషన్ హోదాకు అప్‌గ్రేడ్ చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా, మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా, కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. కొత్తగూడెం కార్పొరేషన్‌గా పాల్వంచ మున్సిపాలిటీ, సుజాత్ నగర్ మండలంలోని కొన్ని పంచాయతీలను విలీనం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్ ప్రక్రియ దాదాపు పూర్తయినట్లేనని అధికారులు చెబుతున్నారు. ఇక మంచిర్యాల, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ల ఏర్పాటు పనులు వేగంగా సాగుతున్నాయి.

కొత్త మున్సిపాలిటీలు ఇవే

..ఖమ్మం జిల్లా – కల్లూరు
కామారెడ్డి జిల్లా – బిచ్కుంద
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా – అలియాబాద్
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా – మూడు చింతలపల్లి
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా – ఎల్లంపేట
రంగారెడ్డి జిల్లా – మొయినాబాద్
రంగారెడ్డి జిల్లా – చేవెళ్ల
మహబూబాబాద్ జిల్లా – కేసముద్రం
సంగారెడ్డి జిల్లా – కోహీర్
సంగారెడ్డి జిల్లా – గడ్డపోతారం
సంగారెడ్డి జిల్లా – గుమ్మడిదల
సంగారెడ్డి జిల్లా – ఇస్నాపూర్
మహబూబ్‌నగర్ జిల్లా – దేవరకద్ర
ఖమ్మం జిల్లా – ఏదులాపురం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా – అశ్వరావుపేట
జనగామ జిల్లా – స్టేషన్ ఘన్‌పూర్
నారాయణపేట జిల్లా – మద్దూర్
ములుగు జిల్లా – ములుగు

అయితే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కొత్త మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు కూడా ఎన్నికలు జరుపుతారా లేదా అన్నది మాత్రం చూడాలి. ఇప్పటికైతే వీటి ఏర్పాటుపై అధికారులు తీవ్రంగా కసరత్తు నిర్వహిస్తున్నారు.

## చలాన్లు ఎగ్గొట్టి,, బండి వదిలి వెళ్లిపోయాడు

**హైదరాబాద్ పెన్ పవర్:** చక్కని బైక్ ఉంది. దూసుకుపోవడానికి రోడ్లున్నాయి. ఇంకేం అనుకున్నాడో కుర్రాడు. కానీ రూల్స్ ప్రకారం వెళ్తే సమస్యలు ఉండేవి కావు. కానీ అడ్డదిడ్డంగా నడపడం అలవాటుగా చేసుకున్నాడు. రోడ్డు మీద సీసీ కెమెరాలు ఉంటాయని.. అవి లేని చోట ట్రాఫిక్ పోలీసులు కెమెరాతో రెడీగా ఉంటారని భయపడలేదు. ఆ వారేం చేస్తారులే అన్నట్లుగా రెచ్చిపోయాడు. బైక్ తో విన్యాసాలు చేశాడు. చివరికి ఇప్పుడు ఆ బైక్ కే ఎసరు వచ్చింది. ఎందుకంటే పోలీసులు సీజ్ చేశారు. వరంగల్‌లో వాహన తనిఖీల్లో భాగంగా సాయంత్రం హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ సీతా రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది అశోక జంక్షన్ వద్ద పెండింగ్ చలాన్లు ద్విచక్ర వాహనాల తనిఖీలు చేశారు. ఈ క్రమంలో ఓ బైక్ ను ఆపి చలాన్లు చెక్ చేశారు. చలాన్ మిషన్ కనీసం ఒక్క నిమిషం పాటు రీడింగ్ తీసుకుంది. డీ మార్ట్ సరుకుల బిల్లుగా అలా ప్రింట్ చేస్తూనే ఉంది. పోలీసులు కూడా ఆ బైక్ డ్రైవర్ వైపు.. ఆ బైక్ వైపు చూస్తూనే ఉన్నారు. ఓ నిమిషం తర్వాతా చాలా పెద్ద చలానా బిల్లుతో ప్రింట్ ఆగిపోయింది. మొత్తం 109 ట్రాఫిక్ చలాన్లు ఉన్నాయి. వాటి విలువ 26 వేల 310 రూపాయలు .ఆ బైకర్ ను హన్మకొండ ప్రాంతానికి చెందిన బిక్షపతిగా గుర్తించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ జంపింగ్, హెల్మెట్ లేకుండా వాహనం వంటి చలాన్లు ఉన్నాయి. అన్నింటికీ ఫోటోలు ఉన్నాయి. వాహనదారుడు బిక్షపతి కి పెండింగ్ చలాన్ల రసీదు అందజేశారు. ఫైన్లు చెల్లించేవరకు వాహనాన్ని పోలీస్ కస్టడీలోకి తీసుకొని ట్రాఫిక్ స్టేషన్ కు తరలించారు. ఇక్కడ కొసమెరుపేమిటంటే పోలీసులు తనిఖీలు చేస్తున్నప్పుడు కూడా భిక్షపతికి హెల్మెట్ల లేదు. అలా దూసుకు వచ్చి దొరికిపోయాడు. మామారీలుగా ఆ బైక్ సెకండ్ హ్యాండ్ లో అమ్మితే యాభై వేలు కూడా వస్తాయో రావో కానీ ఇప్పుడు ఇంటికి వెళ్లి ఇరవై ఆరు వేల రూపాయలు తీసుకుని రావాల్సి ఉంటుంది. ఆ బిక్షపతి జులాయిగా తిరుగుతాడని పెద్దగా ఆలోచించి చెప్పాల్సిన పని లేదు. ఎందుకంటే కాస్త కనీస బాధ్యతగా ఏదైనా ఉద్యోగమో.. వ్యాపారమో చేసుకుని బతుకూంటే.. ఇంత నిర్లక్ష్యంగా ఉండడు. వంద కంటే ఎక్కువ సార్లు అది కూడా నాలుగైదు రోజులకోసారి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పోలీసులకు దొరకడు. సాధారణంగా ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించాలంటే ఎవరైనా .. పోలీసులు లేని చోట.. సీసీ కెమెరాలు లేని చోట చూసుకుని మాత్రమే చేస్తారు. కానీ భిక్షపతి మాత్రం ఇలాంటివి ఏమీ పట్టించుకోలేదు. తన దారి రహదారి అని దూసుకెళ్లాడు. కానీ ఎప్పుడో సారి దొరికిపోకతప్పదు. అలా దొరికిపోయి.. ఇప్పుడు నడుచుకుంటూ ఇంటికి పోవాల్సి వచ్చింది. ట్రాఫిక్స్ రూల్స్ ఉల్లంఘించడం హీరోయిజం కాదు.. చేజేతులా నష్టాన్ని.. వినాశనాన్ని కొని తెచ్చుకోవడమే.

### మహిళతో భర్త అక్రమ సంబంధం

## చితకబాదిన భార్య

**హైదరాబాద్ పెన్ పవర్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వోయో లాడ్జిలో మాజీ కౌన్సిలర్ గోగుల రాజు, మరో మాజీ కౌన్సిలర్ జయశ్రీ తో కలసి వివాహేతర సంబంధం కొనసాగిస్తుండగా భార్య అనురాధ రెడ్ హ్యాండ్ గా పట్టుకొని భర్త, జయశ్రీ లను చితకబాదింది. పట్టణంలోని గోగుల బజార్ కు చెందిన బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ గోగుల అనురాధ కథనం ప్రకారం భర్త రాజుతో 13 వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ జయశ్రీ తో కొన్ని సంవత్సరాలుగా వివాహేతర సంబంధం కొనసాగుతుంది. ఈ విషయం పై రెండు సార్లు గొడవ జరిగి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది..కొన్ని సంవత్సరాల నుండి జయశ్రీ రాజు దంపతులకు భరోసా సెంటర్ లో కౌన్సిలింగ్ ఇస్తుంది.. దీన్ని అడ్డు పెట్టుకొని గోగుల రాజుతో పరిచయం పెంచుకుని ని పోలీస్ అండదండలు తనకు ఉన్నాయని నమ్మించి వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది. ఇటీవలే ప్రారంభమైన వోయో %శీ% లాడ్జిలో ఉన్న వీరిని వెంబడించిన అనురాధ ఆగ్రహావేశానికి గురై భర్త తో పాటు జయశ్రీ లపై దాడి చేసింది.

# కవిత నెక్ట్స్ ఏంటీ...

**హైదరాబాద్ పెన్ పవర్:**

కొన్ని రోజులుగా తాను అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని కేసీఆర్..ఆయనకు మద్దతుగా ధర్నా చేశాక కచ్చితంగా స్పందిస్తారని కవిత భావించారట.ఒక్క లేఖ. బీఆర్ఎస్‌తో ఆమె బంధంపై సస్పెన్స్‌ను కంటిన్యూ చేస్తోంది. కవిత బీఆర్ఎస్‌లో ఉన్నారా.? వీడారా అన్నది తేలని ప్రశ్నగా ఉంది. ఇదే సమయంలో ఆమె పొలిటికల్ ఫ్యూచర్ కూడా డైలమాలో పడిందన్న టాక్ వినిపిస్తోంది. తన అసంతృప్తి గళంతో కేసీఆరే పిలిచి మాట్లాడుతారని ఊహించారట కవిత. కానీ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందంటున్నారు. గులాబీ బాస్ కేసీఆర్ కవిత కామెంట్స్ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నారని టాక్. ఏదైనా సమస్య ఉంటే డైరెక్టుగా తన దగ్గరకు వచ్చి చెప్పి ఉంటే బాగుండేదని..లెటర్ రాసి రాద్ధాంతం క్రియేట్ చేసిందనే ఆగ్రహంతో ఉన్నారట గులాబీబాస్ కేసీఆర్.పార్టీలో లోటుపాట్లపై కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత..తండ్రి కేసీఆర్ దేవుడని, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని కామెంట్స్ చేసి పెద్ద చర్చకు దారితీశారు. తాను కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయ్యిందో తేల్చాలని పట్టుబట్టారు. ఇదే సమయంలో సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ పలు వ్యాఖ్యలు చేసింది కవిత. ఈ క్రమంలో కవిత ఏదో పెద్ద నిర్ణయం తీసుకోబోతున్నారన్న చర్చ జరిగింది. అంతలోనే మళ్లీ రూట్ మార్చిన కవిత%ఔ% తండ్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులిచ్చిన అంశంపై..హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర నిరసన తెలిపింది. అయితే ఆ ధర్నా చేయడం వెనుక కవిత ప్లాన్ వేరే ఉందని..ఆ స్ట్రాటజీ వర్కౌట్ అయినట్లు కనిపించడం లేదన్న టాక్ వినిపిస్తోంది.బీఆర్ఎస్‌లో కేసీఆరే సుప్రీం లీడర్. అందులో ఎవరికీ అనుమానాలు లేవు. అలాంటి కేసీఆర్‌కు మద్దతుగా కవిత ధర్నా చేస్తే అక్కడ ఒక్క గులాబీ జెండా కూడా కనిపించలేదు. కవిత ఇన్వైట్ చేశారో లేదో..లేక ఆమె పిలిచినా ఎవరు రాలేదేమో కానీ..ఒక్క బీఆర్ఎస్ లీడర్ కూడా ఆమె నిర్వహించిన ధర్నా వైపు రాలేదు. గతంలో కవిత ఎప్పుడు కార్యక్రమాలు నిర్వహించినా పోటా పోటీగా వచ్చి అటెండెన్స్ వేయించుకునే గులాబీ పార్టీ నేతలు ఇప్పుడు మాత్రం మొహం చాటేశారు.అయితే కవిత ఇన్ని రోజులు చేసిన కార్యక్రమాలు ఒక ఎత్తు. ఇప్పుడు కేసీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన మహాధర్నా మరో ఎత్తని అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. తెలంగాణ జాగృతి పేరుతో వందల కార్యక్రమాలు చేసిన కవితకు ప్రతీ సందర్భంలో మద్దతుగా వెంట నడిచింది బీఆర్ఎస్ క్యాడర్. ఎక్కడైనా..ఎప్పుడైనా కవితను నెత్తిన పెట్టుకుని చూసుకున్నారు గులాబీ పార్టీ కార్యకర్తలు. కానీ తండ్రి కేసీఆర్‌కు ఆమె రాసిన లేఖ లీక్ తరువాత సీన్ మొత్తం మారిపోయింది.కేసీఆర్ అంటే బీఆర్ఎస్, బీఆర్ఎస్ అంటే కేసీఆర్. అలాంటి ఆయనకు మద్దతుగా చేసిన ధర్నాలో గులాబీ జెండాలు, కండువాలు పెట్టకపోవడమంటే కవిత తనకు తానుగా పార్టీకి దూరం అవుతున్నారా అన్న సందేహాలు కలుగుతున్నాయి. ఇన్నాళ్లు కవిత ఏం మాట్లాడినా, లేఖలు రాసినా ఆమె ప్రయాణం మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉంటుందని అనుకున్నారంతా. కానీ రోజు రోజుకు ఆమె తీరు చూస్తోంటే మాత్రం బీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకున్నట్టే కనిపిస్తోందన్న చర్చ జరుగుతోంది.కవిత కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ తర్వాత ఆమె అమెరికా నుంచి వచ్చినప్పటి నుంచి ఏ కార్యక్రమంలో పాల్గొన్నా బీఆర్ఎస్ జెండా కానీ, ఆ పార్టీ నేతలు గాని ఆమె కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించడం లేదు. దీన్ని బట్టే పార్టీ కవితను దూరం పెట్టేసిందని, ఆమె ఇప్పుడు ఒంటరి అయ్యారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నేతలు కనీసం కవిత పేరే ఎత్తడం లేదంటున్నారు.ఎమ్మెల్సీ కవిత జోలికి ఎవ్వరూ వెళ్లొద్దని పార్టీ నేతలకు బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశించిందన్న అన్న టాక్ వినిపిస్తోంది. లేదంటే ఎందుకొచ్చిన గొడవ అనుకుంటూ నేతలే ఆమెతో గ్యాప్ మెయింటెన్ చేస్తున్నారా అన్న చర్చ జరుగుతోంది. ఇక కేసీఆర్ ను ప్రసన్నం చేసుకోవడమే లక్ష్యంగా ఇందిరాపార్క్ దగ్గర చేపట్టిన దర్నాకు బిఆర్ ఎస్ కేడర్ పూర్తిగా దూరంగా ఉండటం

ధర్నాకు కూడా పెద్దగా స్పందన లేకపోవడానికి తోడు కనీసం కేసీఆర్ నుండి పిలుపుకూడా రాకపోవడంతో ఇప్పుడేం చేయాలో పాలుపోక కవిత టీం ఆందోళన చెందుతోందట కొన్ని రోజులుగా తాను అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని కేసీఆర్..ఆయనకు మద్దతుగా ధర్నా చేశాక కచ్చితంగా స్పందిస్తారని

కవిత భావించారట. కానీ ఫామ్ హౌజ్ నుంచి మాత్రం నోరెస్పాన్స్. దీంతో కవిత చాలా నిరాశ చెందారనే చర్చ తెలంగాణ జాగృతి వర్గాల్లో జరుగుతోంది. దీంతో కవితను పార్టీ వద్దనుకుంటోందా.? లేక ఆమెనే పార్టీకి దూరంగా ఉంటున్నారా అన్న చర్చ మొదలైంది. ఏదేమైనా కవిత నెక్ట్స్ స్టెప్ ఏంటి అంటే ఇప్పటికిప్పుడైతే ఏం చెప్పలేని పరిస్థితి అంటున్నారు. ఆమె రాజకీయ భవితవ్యం ఏంటన్నది ఎవ్వరికి అంతుపట్టడం లేదంటున్నారు. బీఆర్ఎస్‌తో కవిత బంధం తెగినట్లేనా.? లేక ఆమెనే ఓ మెట్టు దిగి కేసీఆర్ గతంలో చెప్పినట్లు సైలెంట్ అయిపోతారా అన్నది వేచి చూడాలి.



# ఆఫీసులో ఉద్యోగుల ముద్దులు..

**హైదరాబాద్ పెన్ పవర్:**

ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చి, జీతం ఇచ్చి.. పనులు చేయండ్రా అని పంపితే .. వారు చేస్తున్న పనులు మాత్రం వేరే ఉన్నాయి. కుర్చీలో కూర్చుని పని చేయకుండా.. తోటి ఉద్యోగినితో ముద్దు ముచ్చట్లు పెట్టుకుంటున్నాడు. ఇద్దరూ కొత్తగా చేరిన వారే. ప్రేమలో ఉన్నారో.. దోమలు కుడుతున్నాయని కంగారు పడుతున్నారో కానీ.. ఉద్యోగానికి వచ్చినప్పటి నుండి అదే పని. దాంతో చిరాకేసిన కొంత మంది కిటికీ నుంచి వీడియో తీసి.. వారి బాగోతాన్ని సోషల్ మీడియాలో పెట్టారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో ఈ ఘటన జరిగింది. విధులు నిర్వహించాల్సిన వీరు ముద్దు ముచ్చట తో రాసలీలల్లో మునిగిపోయారు. నిత్యం వేలాది మంది ప్రజలు వివిధ పనులకోసం కార్పొరేషన్ కార్యాలయానికి వస్తూంటారు. వారు అదే పనిగా తిరగడం తప్ప పనులు కావు. ఎందుకంటే.. ఉద్యోగులు ఇలాంటి పనులు చేస్తూంటారు. కార్పొరేషన్ కార్యాలయంలోని ఎకౌంట్స్ విభాగంలో రెగ్యులర్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆ ఇద్దరూ అకౌంట్స్ సరి చేసుకోవడానికే సమయం ఉండదు. ఇక ఇతర పనులు ఎక్కడ చేస్తారు. బిల్లులు రావాల్సిన వారు.. మంజూరు కావాల్సిన వారు అదేపనిగా కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉంటారు. పనులు కావు. వీరినిర్వాకాలు చూసి చాలా మంది గుట్టు బయట పెట్టాలనుకున్నారు. రాసలీలల్లో మునిగిపోయిన

సమయంలో కార్యాలయానికి వచ్చిన ఎవరో వీడియో చిత్రీకరించారు. అయితే ఈ ఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. రాసలీలల పై ఇద్దరు ఉద్యోగులను ఉన్నతాధికారులు మందలించారు. ఈ ఉద్యోగుల అనుచిత ప్రవర్తన మొదట ఉన్నతాధికారుల దృష్టికి వచ్చినప్పుడు, వారిని కేవలం మందలించి విడిచిపెట్టినట్లు సమాచారం. అయితే, ఈ హెచ్చరికలను వారు ఏ మాత్రం లెక్కచేయకుండా, తమ తీరును మార్చుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. కార్యాలయ ప్రాంగణాన్ని తమ వ్యక్తిగత ప్రవర్తనలకు వేదికగా మార్చుకోవడం పట్ల తోటి ఉద్యోగులు కూడా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సేవకు అంకితం కావాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఇలాంటి అసాంఘిక చేష్టలకు కేంద్రంగా మారడం బల్దియా గౌరవానికి భంగం కలిగిస్తుందని నగర ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి, తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని తోటి ఉద్యోగులు, నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అనుచిత ప్రవర్తనకు పాల్పడిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఇలాంటి ఘటనలను అరికట్టవచ్చని, కార్యాలయ వాతావరణంలో వృత్తిపరమైన ప్రమాణాలను పునరుద్ధరించవచ్చని సూచిస్తున్నారు. రాసలీలలు పాల్పడిన ఇద్దరి పై అధికారులు విచారణ చేపట్టారు. విచారణ అనంతరం చర్యలు తీసుకుంటారా.. లేక మందలించి వదిలేస్తారా వేచి చూడాలి.ఈ ఇద్దరూ ఉద్యోగులు కొత్తగా చేరిన వారని చెబుతున్నారు. తాము ప్రేమలో ఉన్నామని వారు సమర్థించుకునే ప్రయత్నం చేసినట్లుగా చెబుతున్నారు. ప్రేమలో ఉంటే ఆపీసులో ముద్దులు పెట్టుకోవడం ఏమిటన్న ప్రశ్నలు వస్తున్నాయి

# కాంగ్రెస్ లో కొత్త వర్సెస్ పాత


**హైదరాబాద్ పెన్ పవర్:**

అక్కడ నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు.. ఇక్కడ క్యాడర్‌లో కన్ఫ్యూజన్. కొత్త నేతలతో పాత నేతల లొల్లి.. వీటికి పరిష్కారం వెతకండి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరేలా కార్యాచరణ రూపొందించాలన్నారామె. గత పదిరోజులుగా తెలంగాణలో మకాం వేశారు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవ హారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్. పార్టీ నేతలతో మీనాక్షి వరుస సమీక్షలు నిర్వహించారు. వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాలకు కొంతమంది అబ్జర్వర్స్‌ను నియమించి.. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంతనాలు జరిపారు. వారి సమస్యలను, సూచనలను నోట్ చేసుకున్నారు జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి ఆయనతో కీలక విషయాలను చర్చించారు. పదిరోజుల పాటు నేతలతో మాట్లాడిన విషయాలను వివరించారు. చాలా నియోజకవర్గాల్లో నేతలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఆధిపత్యపోరుతో పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడుతున్నారని రేవంత్‌కు చెప్పారు మీనాక్షి. చాలా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సోషల్ మీడియా టీమ్ బలహీనంగా ఉందన్నారు నటరాజన్. ప్రభుత్వ పథకాలను నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నారన్నారామె. ఈ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు చూపాలని రేవంత్‌కు తెలిపారు మీనాక్షి.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని భావిస్తున్నారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం కాకుండా ఉండేందుకే ఈ నిర్ణయమన్నారు సీఎం రేవంత్.మీనాక్షి నటరాజన్ సమీక్షల్లో చాలా మంది నేతలు జిల్లాలు, నియోజకవర్గాల్లో ఒక నేతపై మరొక నేత ఫిర్యాదులు చేసుకున్నారు. దాంతో పాటు ఆధిపత్యపోరుకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి జిల్లాలు, నియోజకవర్గాల్లో నేతలు సోషల్ మీడియాలో చాలా వీక్‌గా ఉన్నారని, చాలా మందికి సోషల్ మీడియాపై అవగాహన లేదని, ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సంబంధించి వివరాలు తెలియవని, వాటిపై వారికి అవగాహన లేకపోవవడంతో జనాలకు వివరించలేకపోతున్నారని మీనాక్షికి ఫిర్యాదులు అందాయి. అన్ని విషయాలను ఆమె సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు చూపవలసిందిగా ఆమె సీఎంను కోరారు. అలాగే కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని దీనికి చెక్ పెట్టాలని మీనాక్షి నటరాజన్ భావిస్తున్నారు. వీటన్నింటికి సంబంధించిన విషయాలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతినెలా రెండుసార్లు కేబినెట్ సమావేశాలు నిర్వహించనుంది. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలని.. అందుకే రెండు మూడు నెలలకోసారి కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా కేబినెట్‌లో సమీక్ష చేయాలని నిర్ణయించారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రి వర్గ సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నారు. కాగా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు 17 సార్లు కేబినెట్ భేటీలు జరిగాయి.

# 7,000 లో ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్ లతో స్టార్‌లింక్

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఎలాన్ మస్క్ కంపెనీ స్టార్‌లింక్ భారత్ లో ఇంటర్నెట్ సేవలు అందించడానికి అవసరమైన లైసెన్స్ పొందింది. స్పేస్‌ఎక్స్ ద్వారా అందించే శాటిలైట్ ఇంటర్నెట్ , భారతదేశంలో శాటిలైట్ కమ్యూనికేషన్ (సాట్‌కామ్) సేవలను అందించడానికి భారత ప్రభుత్వం నుండి ఆమోదం పొందింది. స్టార్‌లింక్‌కు భారతదేశ టెలికమ్యూనికేషన్స్ విభాగం నుండి గ్లోబల్ మొబైల్ పర్సనల్ కమ్యూనికేషన్ బై శాటిలైట్ లైసెన్స్ లభించింది. ఇప్పటివరకు ఇలాంటి లైసెన్స్ యూటెల్‌సాట్ వన్‌వెబ్ , జియో శాటిలైట్ కమ్యూనికేషన్స్ కు మాత్రమే ఉన్నాయి.స్టార్ లింగ్ ఈ లైసెన్స్ పొందిన మూడవ సంస్థ2025 మే 7న %ణశీ% స్టార్‌లింక్‌కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ అయింది. భద్రతా నిబంధనలను, డేటా సెక్యూరిటీ, జాతీయ భద్రతా మార్గదర్శకాలను పాటించేందుకు స్టార్‌లింక్ హామీ ఇచ్చింది. మరికొన్ని షరతులను పూర్తి చేయడంతో పాటు ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ నుండి అదనపు అనుమతులు స్టార్ లింక్ పొందాల్సి ఉంటుంది. 2025 మార్చిలో, స్టార్‌లింక్ భా రిలయన్స్ జియో, భారతి ఎయిర్‌టెల్ తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాలుకుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యాలు స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను పంపిణీ చేయడానికి నగర, గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ కవరేజ్‌ను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి. జియో , ఎయిర్‌టెల్ తమరిటైల్ స్టోర్‌లు , ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా స్టార్‌లింక్ సేవలను అందిస్తాయి, వీరి మార్కెట్ వాటా కలిపి భారత టెలికాం మార్కెట్‌లో 70 శాతం కంటే ఎక్కువ.స్టార్‌లింక్ సుమారు 7,000 లో ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్‌లను ఉపయోగిస్తుంది. అధిక-వేగం, తక్కువ లేటెన్సీ బ్రాడ్‌బ్యాండ్‌ను అందిస్తుంది. సాంప్రదాయ జియోస్టేషనరీ శాటిలైట్‌లకు భిన్నంగా, LEO శాటిలైట్‌లు 550 కి.మీ ఎత్తులో ఉంటాయి, లేటెన్సీని తగ్గిస్తాయిమరియు స్ట్రీమింగ్, గేమింగ్, వీడియో కాన్ఫరెన్సింగ్ వంటి వాటికి ఈ ఇంటర్నెట్ బాగా ఉపయోగకరం. ఇది పూర్తి వైర్ లెస్. సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ అందుబాటులో ఉండని గ్రామాలకు ఉపయోగపడుతుంది.స్టార్‌లింక్ కిట్ కొంటెనే ఇంటర్నెట్ కనెక్షన్ పెట్టించుకోగలరు. ఇందులో శాటిలైట్ డిష్, వై-ఫై రూటర్, కేబుల్స్, పవర్ సప్లై ఉంటాయి. ఈ కిట్ 30 నుంచి యాభై వేల వరకూ ఉంటుంది. నెలావారీ ఇంటర్నెట్ చార్జీలు కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వైర్లు లేకుండా చిన్న శాటిలైట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందుతాయి. మరో ఏడాదిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది దేశంలో స్టార్ లింక్ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన ట్రయల్ స్పెక్ట్రమ్‌ను
దరఖాస్తు చేసిన 15 నుంచి 20 రోజుల్లోగా మంజూరు చేస్తామని టెలికాం శాఖ తెలిపింది. స్టార్ లింక్ ఇప్పటికే 125 దేశాల్లో సేవలను అందిస్తోంది. ప్రస్తుతం దేశంలో చాలావరకు సంప్రదాయ ఇంటర్నెట్ సేవలు వైర్ లెస్ లేదా ఫైబర్ కేబుల్స్ ఆధారంగా అందుతున్నాయి. ఇవి భూమికి సుదూరంగా భూ స్థిర కక్ష్యలో ఉండే ఉపగ్రహాలపై ఆధారపడి ఉన్నాయి. స్టార్ లింక్ సంస్థ తక్కువ ఎత్తులో ఉండే
కక్ష్యలో ఉండే ఉపగ్రహాల ద్వారా ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. ప్రస్తుతం స్టార్‌లింక్‌కు చెందిన 6వేల శాటిలైట్లు భూమికి 550 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తున్నాయి. స్టార్‌లింక్ అందించే ఇంటర్నెట్ వేగంకూడా
ఎక్కువగా ఉండనుంది. ప్రారంభంలో స్టార్‌లింక్ ఇంటర్నెట్ వేగం 100-200 %వీదీూ% వరకు ఉంటుందని, భవిష్యత్తులో ఇది 600-700 %+దీూ% బ్యాండ్ విడ్త్‌తో అత్యధిక వేగాన్ని అందిస్తుందని మార్కెట్
వర్గాలు అంటున్నాయి.

# రైతులకు అండగా పతంజలి




**హైదరాబాద్ పెన్ పవర్:**
భారతదేశపు ప్రసిద్ధ స్వదేశీ సంస్థ, పతంజలి ఆయుర్వేద్ రైతులకు మద్దతు ఇవ్వడంలో , గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇది సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడమేకాకుండా న్యాయమైన వాణిజ్యం ద్వారా రైతుల జీవితాలను మెరుగుపరుస్తోంది. పతంజలి తన 'కిసాన్ సమృద్ధి కార్యక్రమం' రైతులకు సేంద్రీయ ఎరువులు, మంచి నాణ్యమైన విత్తనాలు ,తెగులు నియంత్రణ పద్ధతులను అందిస్తోందని కంపెనీ ప్రకటించింది. ఇది భూమి సారాన్ని పెంచుతుంది. పర్యావరణానికి హాని కలిగించదు. పతంజలి ఆయుర్వేద సంస్థ సేంద్రీయ వ్యవసాయం మరియు న్యాయమైన వాణిజ్యం
ద్వారా రైతులకు సాధికారత కల్పిస్తోందని పేర్కొంది. దాని వినూత్న పరిష్కారాలు , డిజిటల్ సాధనాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని చెబుతున్నారు.పతంజలి వాణిజ్య నమూనా రైతులకు వారి పంటలకు మంచి ధర వచ్చేలా చూస్తుంది. మధ్యవర్తులను తొలగించడం ద్వారా , రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయడం ద్వారా, కంపెనీ వారి ఆదాయాన్ని పెంచడంలో సహాయపడుతుంది. అదనంగా, పతంజలి కాంట్రాక్ట్ వ్యవసాయ పథకం రైతులకు ఆర్థిక భద్రతను
అందిస్తుంది. ఇది రైతులకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా గ్రామాల్లో ఉపాధి , అభివృద్ధిని కూడా ప్రోత్సహిస్తుంది." అని పతంజలి సంస్థ ప్రకటించింది.పతంజలి టెక్నాలజీ రంగంలోకి కూడా అడుగుపెట్టింది. భూమి, వాతావరణ నవీకరణలు , మార్కెట్ ధరల గురించి సమాచారాన్ని అందించే రైతుల కోసం డిజిటల్ అప్లికేషన్‌లను అభివృద్ధి చేసింది. ఈ సాధనాలు రైతులు తమ వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచుకోవడానికి , మార్కెట్‌లో పోటీతత్వాన్ని కొనసాగించడానికి సహాయపడతాయి. పతంజలి జైవిక్ ప్రోమ్
వంటి ఉత్పత్తులు భూసారాన్ని పెంచుతాయి. అన్నిరకాల పంటలకు ఉపయోగపడతాయి." అని కంపెనీ ప్రకటించింది. పతంజలి చేసిన ఈ ప్రయత్నం వ్యవసాయాన్ని మారుస్తోంది. పర్యావరణాన్ని కూడా కాపాడుతోంది. దాని పథకాలు రైతులకు వారి సామాజిక బాధ్యతలను నెరవేరుస్తూనే ఆర్థిక ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఈ విధంగా, పతంజలి కొత్త పద్ధతులు , న్యాయమైన వాణిజ్య పద్ధతులు భారతీయ వ్యవసాయాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి" అని కంపెనీ పేర్కొంది.

# 7500 మందిపై కత్తి...

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, ఇరాక్, లిబియా, సోమాలియా, సూడాన్, సిరియా, యెమెన్ వంటి ముస్లిం దేశాల పౌరులపై నిషేధం విధించిన తర్వాత, నేపాల్ విషయంలో కూడా అమెరికా సంచలన నిర్ణయం తీసుకుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేపాల్‌కు ఇచ్చిన బహిష్కరణ రక్షణను రద్దు చేశారు. ఈ నిర్ణయం తర్వాత, ఇప్పుడు 7,500 మంది నేపాలీలు వెంటనే అమెరికాను విడిచి వెళ్ళవలసి ఉంటుంది.న్యూస్‌వీక్ కథనం ప్రకారం, నేపాల్‌లో పరిస్థితి ఇప్పుడు 2015లో ఉన్నట్లు లేదని, కాబట్టి దాని బహిష్కరణ రక్షణను రద్దు చేస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం చెబుతోంది. నేపాల్‌లో భూకంపం కారణంగా అప్పటి అమెరికా ప్రభుత్వం నేపాలీ పౌరులకు ఈ రక్షణను అందించింది. అమెరికాలో దీనిని తాత్కాలిక రక్షిత స్థితి లేదా టిపిఎస్ అంటారు. దీనిలో, తమ దేశంలోని చెడు పరిస్థితుల దృష్ట్యా అమెరికాలోకి వెళ్లి నివసించాలనుకునే వారికి అమెరికా ప్రభుత్వం రక్షణ హామీ ఇస్తుంది.బహిష్కరణ రక్షణ కింద, ఇతర దేశాల ప్రజలకు పని చేసే హక్కు మాత్రమే ఉంటుంది. అంటే, వారికి పౌరసత్వం లభించదు. అయితే, ట్రంప్ అధికారంలోకి వచ్చిన వెంటనే, ఇప్పుడు ఏ దేశానికీ
అలాంటి రక్షణ ఇవ్వబడదని ఆయన సూచించారు. ఇదిలావుంటే, టిపిఎస్ కింద 7500 మంది నేపాల్ పౌరులు అమెరికాలో నివసిస్తున్నారు. దీనిని రద్దు చేసిన తర్వాత, వారు వెంటనే తమ దేశానికి తిరిగి రావాల్సి ఉంటుంది. లేకపోతే, అమెరికా ప్రభుత్వం వారిని బలవంతంగా నేపాల్‌కు తిరిగి పంపవచ్చు.2017లో అధ్యక్షుడైన తర్వాత డొనాల్డ్ ట్రంప్ దానిని అంతం చేయాలని కోరుకున్నారు. కానీ ఇమ్మిగ్రేషన్ విభాగం దానిని
వ్యతిరేకించింది. ట్రంప్ చివరి వరకు దీనికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. కానీ విజయం సాధించలేకపోయారు. నేపాల్‌లో పరిస్థితి ఇప్పుడు అలాగే లేదని, కాబట్టి బహిష్కరణ రక్షణకు అర్థం లేదని ట్రంప్ పరిపాలన చెబుతోంది.రెండు రోజుల క్రితమే అమెరికా అధ్యక్షుడు 12 దేశాల ప్రజలను నిషేధించాలని నిర్ణయించారు. ఈ దేశాలలో ఉగ్రవాదం విజృంభిస్తోందని ట్రంప్ సర్కార్ చెబుతోంది. ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్ వంటి దేశాలు ట్రంప్ నిర్ణయంపై స్పందించకపోగా, చాడ్ ఖచ్చితంగా దీనికి వ్యతిరేకంగా పెద్ద నిర్ణయం తీసుకుంది. చాడ్ తన దేశంలోకి అమెరికన్ పౌరుల ప్రవేశాన్ని నిషేధించాలని నిర్ణయించింది. మన ఆత్మగౌరవాన్ని అమ్ముకుని అమెరికాతో మాట్లాడలేమని చాడ్ అధిపతి అంటున్నారు. ఖతార్ నుంచి అందుకున్న బహుమతి గురించి చాడ్ అధ్యక్షుడు ప్రస్తావించారు.

# సిటీలో మరో 3 ఫ్లైఓర్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**
హైదరాబాద్‌ని విశ్వ నగరంగా అభివృద్ధి చేసి.. ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం కోసం మౌలిక వసతులను డెవలప్ చేయడం కోసం రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. అలానే నగరంలో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం.. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్-సిటీ)ని ప్రారంభించిన సంగతి తెలిసిందేదీనిలో భాగంగా నగరం మొత్తం మీద 16 ప్రాంతాల్లో 20.14 కిలోమీటర్ల మేర రూ.2400 కోట్లతో వంతెనలు, అండర్‌పాస్‌లు, రహదారుల విస్తరణ పనులకు సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించనున్నారు. ఈప్రాజెక్ట్‌లో భాగంగా భాగ్యనరంలో విపరీతంగా రద్దీ ఉండే మూడు ప్రాంతాల్లో ఫ్లైఓవర్‌లు నిర్మించేందుకు రెడీ అవుతోంది. మరి ఆ ప్రాంతాలు ఏవి అంటే..హైదరాబాద్ సిటీలో.. వాహనాల రద్దీతో విపరీతమైన ట్రాఫిక్ ఉండే మూడు జంక్షన్లకు పరిష్కారం లభించబోతోంది. రేవంత్ ప్రభుత్వం హెచ్-సిటీ ప్రాజెక్టు కింద రూ.360 కోట్లతో మూడు ఫ్లైఓవర్‌లు, ఓ అండర్‌పాస్ నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఈక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇంతకు ఆ ఏరియాలు ఏవి అంటే.. బంజారాహిల్స్ రోడ్డు నం.3లోని ది లీలా హోటల్ జంక్షన్, పంజాగుట్ట నాగార్జున సర్కిల్ (ఎన్‌ఎఫ్‌సీఎల్)లో నిర్మాణం చేపట్టబోయే ఫ్లైఓవర్‌ల కోసం రూ.210 కోట్లు కేటాయించింది.అలానే రసూల్‌పుర ఎన్టీఆర్ చౌరస్తాపై.. బేగంపేట మెయిన్ రోడ్డును, మినిస్టర్ రోడ్డును కలుపుతూ నిర్మించబోయే ఫ్లైఓవర్‌కు గాను రూ.150 కోట్ల ఖర్చవతుందని అంచనా వేశారు. దీనికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పూర్తి కాగానే.. టెండర్లు పిలుస్తామని జీహెచ్‌ఎంసీ చెప్పుకొచ్చింది. ఈ ఫ్లైఓవర్లు అందుబాటులోకి వస్తే.. ఈ మూడు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించనుంది అంటున్నారఎన్‌ఎఫ్‌సీఎల్ చౌరస్తాలో నిర్మించబోయే ఫ్లైఓవర్ పొడవు నిర్మాణం 900 మీటర్లు. ఈ నిర్మాణ పనుల కోసం 13 ఆస్తులను సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. బంజారాహిల్స్ రోడ్డు నం.1 నుంచి నాగార్జున సర్కిల్ మీదుగా రోడ్డు నం.3 వైపు వెళ్లే వాహనాల కోసం రెండు లైన్ల ఫ్లైఓవర్ రానుంది. దీని పొడవు 900మీటర్లు. అలానే పంజాగుట్ట నుంచి బంజారాహిల్స్ రోడ్డు నం.3 మీదుగా శ్రీనగర్‌కాలనీకి రెండు లైన్ల అండర్‌పాస్ రాబోతుంది. దీని పొడవు 340 మీటర్లు.
వీటితో పాటుగా కేబీఆర్ పార్కు నుంచి పంజాగుట్ట వైపు లీలా హోటల్ జంక్షన్ వద్ద మూడు లైన్ల ఫ్లైఓవర్ రానుంది. దీని పొడవు 600 మీటర్లు. ఈ రెండు నిర్మాణ పనుల కోసం 46 ఆస్తులను సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. అలానే బేగంపేట నుంచి సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డుకు వెళ్లే దారిలో.. ఎన్టీఆర్ జంక్షన్‌లో మెట్రో మార్గం మీదుగా ఫ్లైఓవర్‌ని నిర్మించబోతున్నారు. దీని పొడవు 740 మీటర్లు.. ఇందుకోసం 8 ఆస్తులను సేకరించాల్సి ఉంది. దీనిపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ భూసేకరణపై క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేపట్టారు.

## బిల్డర్లకు అదిరిపోయే గుడ్ న్యూస్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో స్థిరాస్తి వ్యాపారాభివృద్ధి కోసం బిల్డర్లకు బంపరాఫర్ ప్రకటించింది. బహుళ అంతస్తులకు సంబంధించిన డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ ఛార్జీలను బిల్డర్లు ఇకపై వాయిదా పద్ధతిలో చెల్లించే అవకాశం కల్పించింది. ఇంపాక్ట్ ఫీజు, లేబర్‌సెస్ వంటివి విడతలవారీగా వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ ఛార్జీలను కూడా ఇదే పద్ధతిలో చెల్లించేలా వెసులుబాటు కల్పించింది. దీనికి సంబంధించి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీ ప్రభుత్వం రూ.15 లక్షలలోపు ఫీజులైతే ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది.. రూ.15 లక్షల నుంచి రూ.75 లక్షలలోపు ఫీజు 12 నెలల్లో నాలుగు విడతలుగా చెల్లించాల్సి ఉంటుంది.. 12% వడ్డీ ఉంటుంది. అలాగే రూ.75 లక్షలపైన ఉంటే 24 నెలల్లో 8 వాయిదాల్లో 12% వడ్డీతో సమాన వాయిదాల్లో చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బహుళ అంతస్తుల నిర్మాణ ప్రాంతంలో ఇప్పటివరకూ 10% పుర, నగరపాలక సంస్థలకు తనఖా పెడుతున్నారు.. ఇకపై 15 శాతానికి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఒకేసారి ఛార్జీలను చెల్లించాల్సి రావడం తమకు ఆర్థికంగా ఇబ్బంది అవుతోందని.. ఈ రుసుముల్ని వాయిదా పద్ధతిలో జమ చేసే అవకాశం కల్పించాలని ఇటీవల ప్రభుత్వాన్ని బిల్డర్లు రిక్వెస్ట్ చేసింది. వెంటనే ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుంది. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధర్ స్వాగతించారు, హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బహుళ అంతస్థుల యజమానులకు ఊరట దక్కనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్, బిల్డర్ల కోసం కీలక నిర్ణయాలు తీసుకుంది. భవన నిర్మాణాలతో పాటుగా పన్నుల చెల్లింపుల విషయంలో కొన్ని వెసులుబాటు కల్పించారు. తాజాగా రుసుముల చెల్లింపుల విషయంలో కూడా వెసులుబాటు కల్పించారు. బిల్డర్లు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఆనందంలో ఉన్నారు.. ఈ రుసుముల్ని వాయిదాల పద్ధతిలో చెల్లించడం తమకు సులభంగా ఉంటుందని

## 5 లక్షల మందితో యోగా



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 21వ తేదీన ప్రధాని మోదీ ఆధ్వర్యంలో విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నారు. ఇందుకు ఏపీ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. అక్కడ ఒకేరోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా ఈవెంట్ చేపట్టనున్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజును భారీ స్థాయిలో యోగా కార్యక్రమాలను చేపట్టనుంది. విశాఖలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకానున్నాయి. ఒక్క విశాఖలోనే ఒకే రోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఉంది. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేయాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. యోగా మన జీవితంలో భాగం కావాలని%శొ% ఆయుష్ ద్వారా యోగాను ప్రతి ఒక్క ఇంటికి చేర్చేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు జరిగే యోగా ప్రదర్శనలో భారీ ఎత్తున ప్రజలు భాగస్వాములవుతారని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రధాన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.యోగాంధ్ర కార్యక్రమంలో 2 కోట్ల మందిని భాగస్వాములను చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం పేర్ల నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటికే కోటిపైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 నాటికి 2 కోట్ల లక్ష్యాన్ని చేరుకుంటామని అధికారులు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

**రిజిస్ట్రేషన్ ప్రాసెస్ ఇలా...**
యోగాంధ్ర కార్యక్రమంలో భాగమయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇందుకోసం ముందుగా https://yogandhra.ap.gov.in//home/yoga-registration వెబ్ సైట్ లోకి వెళ్లాలి. ఇక్కడ ఫామ్ అందుబాటులో ఉంటుంది. మీ వివరాలను నమోదు చేయాలి. జూన్ 21న నిర్వహించే యోగా కార్యక్రమంలో ఎక్కడ పాల్గొంటారనేది సెలెక్ట్ చేయాలి. ఓటీపీ ప్రాసెస్ తర్వాత%శొ% రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది.

## హైదరాబాద్ చేరుకున్న కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టిఆర్ఎస్ నేత మాజీ మంత్రి కేటీఆర్ లండన్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. పార్టీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్యం క్షీణించడంతో అర్ధాంతరంగా తన పర్యటన ముగించుకొని వచ్చారు. ఇదే విషయం మీడియా వివరణ కోరగా వద్దులే అంటూ వెళ్లిపోయారు

## కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు: ఇద్దరు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ లో కరెంటు స్తంభాన్ని హ్యుండాయ్ క్రెటా కారు ఢీ కొట్టింది. కారులో నలుగురు వ్యక్తులు భార్గవ్ యాదవ్, వర్షిత్, ప్రవీణ్, దినేష్ వున్నారు. ఈ ప్రమాదంలో భార్గవ్ యాదవ్, వర్షితులు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రవీణ్ కు తీవ్ర గాయాలు చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. దినేష్ కు ఎలాంటి గాయాలు కాలేదు. మృతవదేహాలను గాంధీ హాస్పిటల్ కి తరలించారు. వీరంతా ఎదులాబాద్ లోని విహారి ఫామ్ హౌస్ లో బస చేసినట్లు సమాచారం.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్ధనలు

**హైదరాబాద్ పెన్ పవర్:** త్యాగం, కరుణ, సహనాన్ని చాటిచెప్పే బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు కడప జిల్లా వ్యాప్తంగా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. దీంతో జిల్లాలో ఉండే ఈద్గా మొత్తం ముస్లిం సోదరులతో కిక్కిరిసి పోయాయి. కడప నగర శివారులోని రిమ్స్ సమీపంలో ఉన్న ఈద్గాలో ఈదుల్ ఆదా నమాజు, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తరువాత ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని, ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

# డ్వాక్రా మహిళలకు లక్ష




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లోని డ్వాక్రా మహిళల పిల్లల చదువు కోసం ప్రభుత్వం 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం' పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. స్త్రీనిధి బ్యాంకు ద్వారా 4% వడ్డీకే రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం అందిస్తారు. కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులందరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు. దీని ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించవచ్చు.ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. డ్వాక్రా మహిళల పిల్లల చదువు కోసం ప్రభుత్వం కొత్త పథకం ప్రవేశపెట్టింది. సెర్ప్ ఆధ్వర్యంలోని స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తారు. ఈ పథకానికి ఎన్టీఆర్ విద్యా సంకల్పంగా పేరు పెట్టాలని అధికారులు ప్రతిపాదించారు. ఇది కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులందరికీ వర్తిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు. స్త్రీనిధి నుంచి తీసుకున్న రుణాన్ని పిల్లల చదువు కోసమే ఉపయోగించాలి. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం కొనుగోలు చేయొచ్చు. సాంకేతిక విద్యకు కూడా ఈ డబ్బును ఉపయోగించవచ్చు. ఊరి నుంచి దూరంగా ఉన్న పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైకిల్ కొనుక్కోవడానికి కూడా అనుమతి ఉంది. డబ్బును దేనికోసం ఖర్చు చేశారో రసీదులు స్త్రీనిధి అధికారులకు ఇవ్వాలి.ఏపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు 4% వడ్డీకే రుణాలు ఇవ్వనుంది. స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం తీసుకోవచ్చు. పిల్లల చదువుకు భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. దీని ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించవచ్చు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం స్త్రీనిధి డ్వాక్రా సభ్యులకు 11% వడ్డీతో రుణాలు ఇస్తోంది. అయితే, పిల్లల చదువు కోసం వడ్డీ రేటును తగ్గించారు. తల్లిదండ్రులు ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.డ్వాక్రా మహిళలు రుణాన్ని వాయిదాల రూపంలో చెల్లించవచ్చు. తీసుకున్న మొత్తాన్ని బట్టి కనీసం 24 నెలల నుంచి గరిష్టంగా 36 నెలల వరకు గడువు ఉంటుంది. ఈ పథకం కోసం ఏడాదికి రూ.200 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రుల చేతిలో డబ్బులు లేక బయట ఎక్కువ వడ్డీలకు తెచ్చి అప్పులపాలవుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం.. వారికి చేయూతగా నిలిచేందుకు కొత్త పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని భావిస్తున్నారుమరోవైపు రాష్ట్రంలో 138 అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు రూ.11.52 కోట్లు విడుదలకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా .. ఒక్కో కేంద్రాన్ని రూ.12 లక్షలతో నిర్మించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలందించేందుకు ఈ చర్యలు చేపట్టింది.

తిరుమల బాబు
రచయిత గురించి

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను రాష్ట్రంలో ఆవిష్కరణ, స్టార్టప్‌లు, నైపుణ్య అభివృద్ధి, , ఉపాధి సృష్టిని ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్నారు. ఈ హబ్‌లు రాష్ట్రంలో సిలికాన్ వ్యాలీ తరహా ఇకోసిస్టమ్‌ను సృష్టించడానికి రూపొందించడానికి ప్లాన్ చేశారు. రాజమండ్రి బొమ్మూరు ప్రాంతంలో ఈ ఇన్నోవేషన్ హబ్ నిర్మాణం జరుగుతోంది. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం వంటి ఇతర నగరాలతో పాటు రాజమండ్రి ఒక కీలక కేంద్రంగా ఎంపికైంది. ఈ హబ్‌ను ఈ నెలలోనే ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్, స్టార్టప్‌ల ప్రోత్సాహం కోసం ఈ హబ్ ఒక కేంద్రంగా పనిచేయనుంది. యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం , ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ హబ్ ప్రధాన లక్ష్యాలు. ఈ ప్రాజెక్టులో లిలి గ్రీన్‌కో ఎనర్జీ , , అవంతి గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు గవర్నింగ్ కమిటీలో భాగస్వాములుగా ఉన్నాయి. స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు. రాజమండ్రిని ఒక స్టార్టప్ కేంద్రంగా మార్చడంలో ఈ హబ్ కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. సెంటర్ నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక బాధ్యత కింద దిగ్గజ పారిశ్రామిక సంస్థలు నిధులు సమకూరుస్తాయి. వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, పోటీతత్వం వంటి వాటిలో ట్రైనింగ్ ఞ ఇస్తారు. పౌర సేవలందించే ప్రభుత్వ కార్యక్రమాలలోనూ ఆర్‌టీఐహెచ్ భాగస్వామ్యం అవుతుంది. భవిష్యత్తు టెక్నాలజీలైన క్వాంటమ్, ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిల్లో స్టార్టప్‌లకు సహకారం అందిస్తుంది. వ్యవసాయం, అనుబంధ రంగాల్లోనూ, ఆక్వా, మెరైన్ రంగాల్లోనూ సేవలు అందిస్తుంది. టెక్స్‌టైల్ ఇన్నోవేషన్, అపెరల్, ప్రత్యామ్నాయ ఫైబర్, ఇంధనం, క్లీన్‌టెక్, పునరుత్పాదక ఇంధన రంగాలు, లైఫ్‌సైన్స్, ఫార్మా అండ్ హెల్త్ రంగాలలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని ప్రభుతవం చెబుతోంది. పట్టణ రవాణా, సముద్ర రవాణా, సామాజిక వ్యాపారం, గ్రామీణ ఔత్సాహిక మహిళా పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు శిక్షణను ఇస్తుంది. ఏపీలో ఐదు సంవత్సరాల్లో 20,000 స్టార్టప్‌లను ఏర్పాటు చేస్తారు. ఇందులో తయారీ, సాంకేతిక వ్యవసాయం, టెక్స్‌టైల్స్, డిజిటల్, క్లీన్ ఎనర్జీ, ఆరోగ్య రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ఒక్కో స్టార్టప్‌లోనూ రూ. 10 లక్షల నుంచి కోటి రూపాయల దాకా మొత్తంగా రూ. 1,000 కోట్ల పెట్టుబడులు సమీకరిస్తారు. ఈ స్టార్టప్‌ల్లో మహిళలకు, యువత, నైపుణ్యం కలిగినవారికి ప్రాధాన్యం ఇస్తారు. స్టార్టప్‌లతో వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాలను కల్పించాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించుకుంది.

## ఆ పది మంది నేతలేనా....

**హైదరాబాద్ పెన్ పవర్:** అధికారంలో లేనప్పుడు గుర్తింపును నేతలు కోరుకుంటారు. ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని భావిస్తారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా యాక్టివ్ గా ఉన్న నేతలకు ఈసారి చంద్రబాబు కేబినెట్ లో ఎక్కువ మందికి అవకాశం దక్కిందంటారు. నిమ్మల రామానాయుడు, సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్ లాంటి వారికి చంద్రబాబు మంత్రివర్గంలో అవకాశం ఇచ్చారు. వీరంతా కేవలం గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యాక్టివ్ గా ఉండి, అనేక కేసులు ఎదుర్కొనడమే కాకుండా తెగించి పోరాటం చేయడమే కాకుండా పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాలనే ఈ అవకాశం ఇచ్చారు.. జర జాగ్రత్త పోరాడిన వారికి... సామాజికవర్గాలను కొంత తూకం పాటించినా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడిన వారికి ఖచ్చితంగా అధికారంలోకి వస్తే ప్రాధాన్యత దక్కుతుంది. అది రాజకీయాలను గమనిస్తున్న వారికి ఎవరికైనా తెలుసు. కానీ వైసీపీలో మాత్రం నేతలు అలా యాక్టివ్ గా ఉండేందుకు ఎవరూ ప్రయత్నించడం లేదు. అధికారంలోకి వచ్చినా తమకు మంత్రి పదవి అవసరం లేదన్న భావనలో ఉన్నట్లుంది. కొందరు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. ఆర్కే రోజా, అంబటి రాంబాబు, పేర్ని నాని, కారుమూరి నాగేశ్వరరావు, గుడివాడ అమర్ నాథ్, భూమన కరుణాకర్ రెడ్డి లాంటి వాళ్లు మాత్రమే యాక్టివ్ గా ఉంటున్నారు. మిగిలిన వారు పెద్దగా కనిపించడం లేదు. అంతే కాదు పార్టీ పిలుపు నిచ్చిన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మినహా వారి భాగస్వామ్యం అంతగా లేదు. నేతల పెర్ ఫార్మెన్స్ చూసి... ఇప్పుడ వైసీపీ అధినేత జగన్ ఈ విషయంలో ఒకింత సీరియస్ గానే ఉన్నారని తెలిసింది. అన్ని నియోజకవర్గాల నుంచి నేతల పెర్ ఫార్మెన్స్ పై నివేదికలను తెప్పించుకుంటున్నట్లు సమాచారం. ఇటీవల అంటే జూన్ 4వ తేదీన వైఎస్ జగన్ ఏపీ వ్యాప్తంగా వెన్నుపోటు దినంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కానీ అందులో కొందరు నేతలు అలా వచ్చి ఇలా వెళ్లారని తెలిసింది. కేవలం పది మంది వరకూ నేతలు మాత్రమే బాగా కష్టపడి కార్యకర్తలను సమీకరించడంలో కానీ, జనంలోకి తమ కార్యక్రమాన్ని తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారని వైఎస్ జగన్ కు నివేదికలు అందినట్లు తెలిసింది. మిగిలిన వారు కొందరు అసలు కార్యక్రమంలో పాల్గొనకుండా తమ ముఖ్య అనుచరులచేత మమ అనిపించి ఫొటోలు కేంద్ర కార్యాలయానికి పంపినట్లు పసిగట్టారు.. దీంతో మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే ఈసారి కష్టపడిన నేతలకు మాత్రమే కేబినెట్ లో స్థానం కల్పించే అవకాశముందన్న ప్రచారం ఊపందుకుంది. అయినా నేతలు మాత్రం కేసులకు భయపడి బయటకు రావడం లేదు. 175 నియోజకవర్గాల్లో కేవలం ఇరవై నుంచి పాతిక నియోజకవర్గాల్లోనే నేతలు యాక్టివ్ గా ఉన్నట్లు వైసీపీ అధినేతజగన్ కు అందిన నివేదికలలో తేలిందని తెలిసింది.

# అనకాపల్లిలో నేతల ఎత్తులు

**హైదరాబాద్ పెన్ పవర్:**
అనకాపల్లిలోనే అసలు కథంతా నడుస్తుంది. ఇక్కడ కూటమి పార్టీలకు చెందిన ముగ్గురు నేతల మధ్య పెద్దగా సఖ్యత లేనట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల సమయంలో టీడీపీ, జనసేన, బీజేపీ కలసి ఆంధ్రప్రదేశ్ లో పోటీ చేశాయి. అయితే అనకాపల్లి విషయానికి వచ్చే సరికి శాసనభకు జనసేన నుంచి సీనియర్ నేత కొణతాల రామకృష్ణ పోటీ చేశారు. ఇక అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా బీజేపీకి చెందిన సీఎం రమేష్ ఉన్నారు. ఇక టీడీపీ నుంచి కూడా దాడి వీరభద్రరావు వంటి నేత ఉన్నారు. ముగ్గురి నేతల మధ్య మాత్రం సమన్వయం లేనట్లు కనిపిస్తుందంటున్నారు. పార్టీ క్యాడర్ విషయంలోనూ ఒకింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నాన్న ఫిర్యాదులు మూడు పార్టీల కేంద్ర కార్యాలయాలకు అందుతున్నట్లు తెలిసింది. విస్తుపోతున్న లీడర్లు ఎంపీగా ఉన్నప్పటికీ... అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా సీఎం రమేష్ కడప నుంచి వచ్చి ఇక్కడ పోటీ చేసి కూటమికి వీచిన హవాతో గెలుపొందారు. ఆయన అనకాపల్లిలోనే పూర్తి స్థాయి రాజకీయాలు కేంద్రీకరించరు. ఆయన అనుచరులు అక్కడ పెత్తనం చేస్తున్నారని చెబుతున్నారు. సీఎం రమేష్ అప్పుడప్పుడు అనకాపల్లికి వస్తున్నప్పుడు మాత్రం అందరినీ కలుస్తూ ఆయన కూటమి పార్టీల నేతల మధ్య విభేదాలు లేకుండానే చేస్తున్నారు. కానీ ఆయన అనుచరులమని చెప్పుకునే కొందరు మాత్రం సీఎం రమేష్ పేరు చెప్పుకుని కొన్ని పనులు తీసుకోవడంతో పాటు సిఫార్సులు చేయడంలో ముందుండటంతో పాటు పదవుల విషయంలోనూ వారికే ప్రాధాన్యత దక్కుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఇక సీనియర్ నేత కొణతాల రామకృష్ణ అనకాపల్లి నుంచి జనసేన ఎమ్మెల్యేగా గెలిచారు. గత ఎన్నికలకు ముందు ఆయన వైసీపీలో చేరి టిక్కెట్ తెచ్చుకోగలిగారు. తర్వాత ఆయనకు కేబినెట్ లో చోటు దక్కలేదు. కొణతాల రామకృష్ణ అనకాపల్లి ఎమ్మెల్యే అయినప్పటికీ ఉత్తరాంధ్ర సమస్యలపై గతంలో ఎక్కువ ఫోకస్ పెట్టేవారు. ఉత్తరాంధ్రకు సాగు, నీరు అందించే ప్రాజెక్టును తీసుకు రావాలని కొంతకాలం ఉద్యమాన్ని కూడా నిర్వహించిన కొణతాల ఆయన ఎక్కువగా ఆ ప్రాంత సమస్యలపైనే ఫోకస్ పెట్టారట. అయితే కొణతాల రామకృష్ణ ఎక్కువగా విశాఖపట్నంలో ఉండటంతో అనకాపల్లిలో ఆయన ప్రధాన అనుచరులు హవా కొనసాగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అనేక పార్టీలు మారిన సీనియర్ నేత దాడి వీరభద్రరావు

సయితం తనకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఎలాంటి పదవులు రాకపోవడంపై అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. అందుకు సీఎం రమేష్, కొణతాల రామకృష్ణ కారణమని ఆయన నమ్ముతున్నారు. సీఎం రమేష్ తో కాకపోయినా కొణతాల తో దాడి వీరభద్రరావు విభేదాలు ఈనాటివి కావు. దాడి వీరభద్రరావు బహిరంగంగానే కొణతాలపై విమర్శలు చేస్తుండటం, పార్టీ పదవులను కూడా టీడీపీ వారికి దక్కకుండా చేస్తున్నారని, చివరకు తమ కుటుంబాన్ని పక్కన పెట్టిన విషయంలోనూ కొణతాల ఉన్నారని దాడి వీరభద్రరావు అనుమానిస్తున్నారు. అందుకే మూడు పార్టీల నేతల మధ్య విభేదాలు అనకాపల్లిలో మూడు ముక్కలాటగాతయారైందంటున్నారు.

# శత్రువులు ఎక్కడో ఉండరు...

## టీడీపీ నేతలకు పక్కలో బల్లెంగా నేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుంది. ఈ ఏడాదిలోనే తెలుగుదేశం పార్టీకి చెందిన అనేక మంది కార్యకర్తలు, నేతలు హత్యకు గురయ్యారు. అయితే అనేకచోట్ల టీడీపీ నేతల మధ్య ఆధిపత్య పోరు ఈ హత్యలకు కారణమని గుర్తించారు. ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరి హత్య కేసును పరిశీలించినా, తర్వాత జరిగిన పల్నాడు జంట హత్య కేసులను చూసినా.. తర్వాత తాజాగా అనంతపురంలో టీడీపీ నేత సుధాకర్ నాయుడు హత్యకు కుట్ర కోణం పరిశీలించినా వీటి వెనక ఒకే పార్టీకి చెందిన నేతలుండటం విశేషం. ఆధిపత్య పోరు, అనేక విషయాల్లో భాగస్వామ్యం మధ్య తలెత్తిన విభేదాలు వంటివి ఈ ఘటనలకు కారణాలుగా చెబుతున్నారువీరయ్య చౌదరి హత్యను పరిశీలిస్తే మద్యం, ఇసుకతో పాటు అనేక కాంట్రాక్టు పనులకు తమకు అడ్డుతగులుతున్నారని సొంత సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేతలే హత్యచేయించారు. పల్నాడు జంట హత్యలు చేసింది కూడా టీడీపీ నేతలే. అయితే దీని వెనక వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు అతని సోదరుడు ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ జంట హత్యలకు పాల్పడింది మాత్రం టీడీపీకి చెందిన వారే కావడం విశేషం. ఇక తాజాగా అనంతపురంలో సుధాకర్ నాయుడును హత్య చేయడానికి భారీ స్కెచ్ వేశారు. దీని వెనక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచరులు ఉన్నారన్న ఆరోపణలు బలంగా వినిపించడంతో అధినాయకత్వం కూడా సీరియస్ అయింది.గత ఎన్నికల్లో ప్రభాకర్ చౌదరిని కాదని దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు అధినాయకత్వం టిక్కెట్ ఇచ్చింది. కూటమికి గత ఎన్నికలలో ఫుల్లు హవా రావడంతో దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఎన్నికయ్యారు. మొన్నటి ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ గెలుపు కోసం సుధాకర్ నాయుడు తీవ్రంగా శ్రమించారు. సుధాకర్ నాయుడుకు కూడా దగ్గుబాటి ప్రసాద్ ఎన్నికల సమయంలో ప్రాధాన్యత ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. ఇద్దరూ టీడీపీ నేతలే కావడంతో పెద్దలకు ఈ సమాచారాన్ని పోలీసులు అందించారు. సుధాకర్ నాయుడును ఎస్పీ జగదీశ్ పిలిచి విచారించారు.సుధాకర్ నాయుడును హత్య చేసేందుకు ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ అనుచరులు ప్లాన్ చేశారని పోలీసులు రహస్యంగా విచారణ జరిపి నివేదిక పంపారు. దీంతో ఇద్దరు టీడీపీ నేతలు కావడంతో పాటు ఇద్దరి నేతల అవసరం పార్టీకి ఉండటంతో టీడీపీ నాయకత్వం అమరావతికి రావాలని పిలిచినట్లు తెలిసింది. ఇద్దరిలో ఎవరిది తప్పు అన్నది తేల్చి క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాణాలు తీసుకునేంత స్థాయిలో విభేదాలు ఎందుకు వస్తున్నాయన్న దానిపై ప్రస్తుతం టీడీపీ నాయకత్వం దృష్టి పెట్టింది. ఇసుక, మద్యం వ్యాపారాలతో పాటు మరికొన్ని కాంట్రాక్టు పనుల విషయంలోనే వివాదాలు పెరిగి అవి కక్ష పెంచుకునేందుకు దారి తీస్తున్నాయని భావించిన అధినాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి పరిస్థితులు ఉన్న చోట్ల ముందు జాగ్రత్తలు తీసుకుని నేతల మధ్య విభేదాలను తొలగించే బాధ్యతను ఇన్ చార్జి మంత్రులకు అప్పగించే అవకాశముంది.

# ఢిల్లీని దాటేసిన బైర్నిహాట్

**హైదరాబాద్ పెన్ పవర్:**
ప్రపంచంలోనే అత్యంత కలుషిత నగరంగా అందరూ భావించే ఢిల్లీ కాలుష్య నగరాల జాబితాలో రెండో స్థానంలో నిలిచింది. కజకిస్థాన్ లోని కరగండా మూడో స్థానంలో, ముల్లాన్ పూర్ (పంజాబ్) నాలుగో స్థానంలో, లాహోర్(పాకిస్థాన్) ఐదో స్థానంలో నిలిచాయి.స్విస్ గ్రూప్ ఐక్యూఎయిర్ 2024 వార్షిక కాలుష్య నివేదిక ప్రకారం.. మేఘాలయలోని బైర్నిహాట్ ప్రపంచంలోనే అత్యంత కాలుష్య పట్టణంగా నిలిచింది. అయితే, భారతదేశ రాజధానిఢిల్లీ ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి కూడా బైర్నిహాట్ ను వరుసగా రెండవ సంవత్సరం భారతదేశంలో అత్యంత కలుషితమైన పట్టణ ప్రాంతంగా ప్రకటించింది, ఎయిర్ క్వాలిటీఇండెక్స్ (ఎక్యూఐ) 302 తో, దీనిని "చాలా పేలవమైన" కేటగిరీలో ఉంచింది.ఢిల్లీ తరచుగా అత్యంత కలుషితమైన నగరంగా భావించబడుతున్నప్పటికీ, ఇది రెండవ స్థానంలో ఉంది, తరువాత కజకిస్తాన్ లోని కరగండమూడవ స్థానంలో ఉంది. భారతదేశంలోని పంజాబ్ లోని ముల్లాన్ పూర్ నాల్గవ స్థానంలో, పాకిస్తాన్ లోని లాహోర్ ఐదవ స్థానంలో ఉన్నాయి. పాకిస్థాన్ లోని డేరా ఇస్మాయిల్ ఖాన్ ఆరో స్థానంలో, చాద్ లోని నజామెనాఏడో స్థానంలో, భారత్ లోని ఉత్తరప్రదేశ్ లో ఉన్న లోని పట్టణం ఎనిమిదో స్థానంలో ఉన్నాయి. న్యూఢిల్లీ తొమ్మిదో స్థానంలో, హర్యానాలోని ఫరీదాబాద్ 10వ స్థానంలో నిలిచాయి.2024లో ప్రపంచంలోనే అత్యంత కాలుష్యనగరాల జాబితాలో పాకిస్థాన్ లోని ముల్తాన్ 11వ స్థానంలో, పెషావర్ 12వ స్థానంలో, ఫైసలాబాద్ 13వ స్థానంలో నిలిచాయి. పాకిస్థాన్ లోని



సియాల్ కోట్ 14వ స్థానంలో ఉంది. హర్యానాలోని గురుగ్రామ్, రాజస్థాన్లోని శ్రీగంగానగర్ వరుసగా 15, 16 స్థానాల్లో నిలిచాయి. చైనాలోని హెూతాన్ 17వ స్థానంలో నిలవగా, గ్రేటర్ నోయిడా (ఉత్తరప్రదేశ్), భివాడి (రాజస్థాన్) 18, 19 స్థానాల్లో నిలిచాయి. ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్ నగర్ 20వ స్థానంలో నిలిచింది.రాజస్థాన్ లోని హనుమాన్ గఢ్ 21వ స్థానంలో, ఉత్తరప్రదేశ్ లోని నోయిడా 22వ స్థానంలో నిలిచాయి. పాకిస్థాన్ లోని పిండి భటియన్ 23వ స్థానంలో, బల్లాబ్ గఢ్ (హర్యానా), మండి గోవింద్ గఢ్(పంజాబ్ ) వరుసగా 24, 25 స్థానాల్లో నిలిచాయి. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా 26వ స్థానంలో, హర్యానాలోని బహదూర్ గఢ్ 27వ స్థానంలో నిలిచాయి. బంగ్లాదేశ్ లోని శ్రీపూర్ 28వ స్థానంలో, పాకిస్థాన్ లోని చార్సద్దా 29వ స్థానంలో నిలిచాయి

# రైల్వే జోన్ ఉపాధి అవకాశాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనర ల్ మేనేజర్ గా సందీప్ మధుర్ నియమిం చారని,ఈ దక్షిణ కొస్తా రైల్వే జోన్ రావడం వల్ల మన రాష్ట్ర యువతకు మెరుగైన ఉపా ధి అవ కాశాలు వస్తాయని రాష్ట్ర కో-ఆపరే టివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరే షన్ చైర్మన్ విశాఖ జిల్లా తెలుగుదే శం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి చెప్పారు. దక్షిణ కొస్తా రైల్వే జోన్ ఏర్పాటు కావడం వల్ల స్థానిక అవ సరాలు తగినట్టు గా రైల్ తెప్పించు కోవచ్చు ఇక్కడ ఉన్న వ్యవసా యదారు లకు జోన్ ఏర్పాటు కావడం వల్ల వ్యవసాయ,మత్స్య ఉత్పత్తు లు రవాణా కు అద్భుత అవకాశాలు వస్తా యని తెలిపారు.దక్షిణ కొస్తా రైల్వే జోన్ ఏర్పాటు వల్ల డి అర్ ఎం వ్యవస్థలు ఏర్పడతాయి అని అన్నారు.ఈ సందర్భం గా కేంద్ర ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలిపారు.త్వరలో దక్షిణ కొస్తా రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ వస్తోందని, విశాఖ లో ఐటి కంపెనీ లు వస్తున్నాయని,త్వరలో విశాఖ కు మెట్రో వస్తోందని,విశాఖలో ఒక రీజినల్ రింగ్ వస్తుందని అన్నారు.

## అలా జరిగితే టెస్ట్ క్రికెట్ కోసం కోహ్లీ తిరిగొస్తాడు..

# మైఖేల్ క్లార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు!

- ఇంగ్లండ్‌లో భారత జట్టు ఘోరంగా ఓడితే కోహ్లీ తిరిగి వస్తాడన్న క్లార్క్
- టెస్టులపై కోహ్లీకున్న మక్కువ, జట్టు అవసరాలు రీఎంట్రీకి కారణం కావొచ్చని జోస్యం
- నెల క్రితమే టెస్టులకు వీడ్కోలు పలికిన రన్ మెషీన్
- కొత్త కెప్టెన్, అభిమానులు, సెలక్టర్లు కోరితే కోహ్లీ పునరాగమనం సాధ్యమన్న క్లార్క్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లోకి తిరిగి రావచ్చంటూ ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ చేసిన వ్యాఖ్యలు క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. త్వరలో ఇంగ్లండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు గనుక 5–0 తేడాతో దారుణంగా ఓటమిపాలైతే, అభిమానుల కోరిక మేరకు కోహ్లీ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే అవకాశం ఉందని క్లార్క్ అభిప్రాయపడ్డాడు. తన పాడ్‌కాస్ట్‌లో క్లార్క్ మాట్లాడుతూ... "ఇంగ్లండ్‌లో జట్టు ఓడిపోయి, కొత్త కెప్టెన్, అభిమానులు, సెలక్టర్లు అభ్యర్థిస్తే కోహ్లీ తిరిగి వస్తాడు. అతను ఇప్పటికీ టెస్ట్ క్రికెట్‌ను ప్రేమిస్తున్నాడు. ఆ ఫార్మాట్‌పై అతనికి ఎంత మక్కువ ఉందో అందరికీ తెలుసు" అని క్లార్క్ పేర్కొన్నాడు.

దాదాపు నెల క్రితం కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. టెస్టుల నుంచి వైదొలుగుతున్న సమయంలో "టెస్ట్ క్రికెట్ నన్ను పరీక్షించింది, నన్ను తీర్చిదిద్దింది, జీవితాంతం గుర్తుంచుకునే పాఠాలను నేర్పింది" అంటూ ఆ ఫార్మాట్‌తో తనకున్న లోతైన బంధాన్ని కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. తన కెరీర్‌లో 123 టెస్టు మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ, 30 సెంచరీలు, 31 అర్ధసెంచరీలతో మొత్తం 9,230 పరుగులు చేశాడు. అయితే, మంచి ఫామ్‌లో ఉండగానే కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇక, ప్రస్తుతం భారత జట్టు కోహ్లీతో పాటు రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్ ఆటగాళ్లు లేకుండానే ఇంగ్లండ్ పర్యటనకు సిద్ధమవుతోంది. శుబ్‌మన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు ఇంగ్లీష్ గడ్డపై సవాలును ఎదుర్కోనుంది.

ఇలాంటి పరిస్థితుల్లో జట్టుకు కోహ్లీ సేవలు అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల, ఐపీఎల్ అధ్యక్షుడు అరుణ్ ధూమల్ కూడా కోహ్లీ తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవాలని కోరారు. ముఖ్యంగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలవడంలో కోహ్లీ కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో ఈ అభ్యర్థన వచ్చింది. అయితే, ఐపీఎల్ గెలవడం టెస్ట్ క్రికెట్ కన్నా ఐదు రెట్లు తక్కువ అని కోహ్లీ వ్యాఖ్యానించడం, సంప్రదాయ ఫార్మాట్‌కు అతను ఇచ్చే గౌరవాన్ని స్పష్టం చేస్తుంది. కోహ్లీ నిజంగా ఈ పిలుపులను పరిగణనలోకి తీసుకుంటాడా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేం. అయితే, భారత జట్టు కొత్త శకంలోకి అడుగుపెడుతున్న తరుణంలో జట్టు అవసరాలు, అభిమానుల భావోద్వేగాలు కోహ్లీ పునరాగమనానికి దారితీసే అవకాశాలను పూర్తిగా కొట్టిపారేయలేమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇంగ్లండ్ చేరుకున్న టీమిండియా... జూన్ 20 నుంచి టెస్ట్ సిరీస్

- ఇంగ్లండ్ లో పర్యటించనున్న టీమిండియా
- ఇరు జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్
- విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత ఇదే తొలి సిరీస్
- శుభ్‌మన్ గిల్ సారథ్యంలో బరిలోకి దిగనున్న టీమిండియా
- తొలి టెస్టు తుది జట్టుపై కొనసాగుతున్న చర్చలు
- ఫామ్‌లో ఉన్న కరుణ్ నాయర్‌కు మూడో స్థానంలో అవకాశం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత క్రికెట్ జట్టు ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టింది. ఈ సిరీస్ జూన్ 20 నుంచి జరగనుండగా, భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత టీమిండియా ఆడనున్న తొలి సిరీస్ ఇదే కావడం విశేషం. దీంతో ఈ పర్యటన భారత టెస్ట్ క్రికెట్‌లో ఒక నూతన అధ్యాయానికి నాంది పలకనుంది. భారత జట్టు ఇంగ్లండ్ చేరుకున్న విషయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శనివారం అధికారికంగా ప్రకటించింది. "టచ్‌డౌన్ యూకే. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం టీమిండియా వచ్చేసింది" అంటూ బీసీసీఐ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. దీంతో ఇంగ్లీష్ పరిస్థితుల్లో భారత యువ జట్టు ప్రదర్శన ఎలా ఉండబోతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సిరీస్‌లో భారత జట్టుకు యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించనుండగా, మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. వీరిద్దరూ ఇప్పటికే ఇంగ్లాండ్ పర్యటనకు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తొలి టెస్టుకు తుది జట్టుపై కొన్ని కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, యశస్వి జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ లయన్స్‌పై జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీతో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న కరుణ్ నాయర్‌కు కీలకమైన మూడో స్థానంలో అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది. అదే జరిగితే, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే సూచనలున్నాయి. వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్ లేదా ధ్రువ్ జురెల్‌లలో ఒకరికి చోటు దక్కవచ్చు. మిడిల్ ఆర్డర్, లోయర్ ఆర్డర్‌లలో తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్‌లు ఉండే అవకాశం ఉంది.

ఇక బౌలింగ్ విభాగానికి వస్తే, స్టార్ పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్‌లు తుది జట్టులో ఖాయంగా ఉండనున్నారు. మూడో పేసర్ స్థానం కోసం ప్రసిధ్ కృష్ణ లేదా అర్ష్‌దీప్ సింగ్‌ల మధ్య పోటీ నెలకొంది. అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో పాటు యువ ప్రతిభతో కూడిన భారత జట్టు, ఇంగ్లాండ్ సవాల్‌ను స్వీకరించడానికి సిద్ధంగా కనిపిస్తోంది. కొత్త నాయకత్వం, కొత్త ఆటగాళ్లతో కూడిన టీమిండియా ఈ సిరీస్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి.

# మౌనంగా చూస్తూ ఉండలేం: బెంగళూరు తొక్కిసలాట ఘటనపై బీసీసీఐ సీరియస్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆర్సీబీ విజయోత్సవ పరేడ్ వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 11మంది మృతికి కారణమైన ఈ ఘటనను బీసీసీఐ తీవ్రంగా పరిగణిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వేడుకల నిర్వహణకు మార్గదర్శకాల జారీకి ఆలోచన చేస్తోంది. ఈమేరకు బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా మీడియాతో మాట్లాడారు "మేం మౌనంగా చూస్తూ ఉండలేం. ఏదోఒకటి చేయాలి. ఇది ఆర్సీబీకి సంబంధించిన ప్రైవేటు వ్యవహారం. కానీ ఈ దేశంలో క్రికెట్ వ్యవహారాలకు మేం బాధ్యత తీసుకోవాల్సిందే. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రయత్నిస్తున్నాం" అని వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై టీమ్‌ఇండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించిన సంగతి తెలిసిందే. "నేను ఆడేటప్పుడైనా.. ఇప్పుడైనా, భవిష్యత్తులోనైనా సరే.. విజయోత్సవ ర్యాలీలను నేను సమర్థించను. ఇలాంటివి ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేస్తాయి. గెలవడం ముఖ్యం.. వేడుకలు కాదు. అన్నింటికంటే వ్యక్తుల జీవితాలు ముఖ్యం. కాబట్టి మనం ఎలాంటి పరిస్థితులకైనా సిద్ధంగా లేకపోతే.. ఈ రోడ్‌షోలు నిర్వహించకపోవడమే మంచిది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందగా.. 50 మందికి పైగా గాయపడిన ఘటన విషాదం రేపిన విషయం తెలిసిందే. తాజాగా కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) కార్యదర్శి ఎ.శంకర్, కోశాధికారి ఇ.ఎస్. జైరాం తమ పదవులకు రాజీనామా చేశారు. ఆర్సీబీ యాజమాన్యం, కేఎస్‌సీఏ అధ్యక్షుడు రఘురామ్ భట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్‌ను బాధ్యులుగా పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే బెంగళూరు నగర కమిషనర్ బి.దయానంద్‌ను సస్పెండ్ చేయగా.. సీఎం సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శిని విధుల నుంచి తొలగించారు. మరికొందరు ఉన్నతాధికారులపైనా బదిలీ/సస్పెన్షన్ వేటు పడింది. ఇక, ఈ ఘటనకు సంబంధించిన ఆర్‌సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసలెతో పాటు డీఎన్‌ఏ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు సునీల్ మ్యాథ్యూ, కిరణ్, సుమంత్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

# ఆ రెండిటితో ఫాంలోకి వస్తుందా..?



సాక్షి మాలిక్ తన నిజాయితీ యోగా జర్నీని పంచుకున్నారు





చీరలో దేవియాని శర్మ: సంప్రదాయం & ధోరణి యొక్క పర్ఫెక్ట్ సమ్మేళనం

ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఇస్మార్ట్ శంకర్ తో హిట్ అందుకుని క్రేజ్ తెచ్చుకోగా ఆ తర్వాత తెలుగులో వరుస సినిమాలు చేస్తుందని ఊహించగా సడెన్ గా కోలీవుడ్ షిఫ్ట్ అయ్యి షాక్ ఇచ్చింది. గల్లా అశోక్ తో హీరో సినిమా చేసిన నిధి అగర్వల్ ఆ తర్వాత తెలుగులో సినిమాలు చేయలేదు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో హరి హర వీరమల్లు సినిమా చేసిన ఈ అమ్మడు ఆ సినిమా త్వరలో రిలీజ్ కాబోతుంది. అదే కాదు ప్రభాస్ తో రాజా సాబ్ సినిమాలో కూడా నిధి నటిస్తుంది. తెలుగులో దాదాపు కెరీర్ అయిపోయింది అనుకుంటున్న టైం లో ఒకేసారి రెండు భారీ సినిమాలతో రాబోతుంది నిధి అగర్వాల్. వీరమల్లు సినిమా జూన్ 12న రిలీజ్ అనుకున్నారు కానీ మళ్లీ వాయిదా వేశారు. సినిమా ఐతే మరో నెల రోజుల్లో రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఇక ప్రభాస్ రాజా సాబ్ సినిమాను డిసెంబర్ లో రిలీజ్ ఫిక్స్ చేశారు. మారుతి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న రాజా సాబ్ సినిమా థ్రిల్లర్ జోనర్ లో సంథింగ్ స్పెషల్ గా రాబోతుంది. ఈ రెండు సినిమాలు ఒకేసారి రిలీజ్ అవ్వడంతో నిధి అగర్వాల్ మళ్లీ టాలీవుడ్ లో ట్రెండింగ్ టాపిక్ గా మారింది. వీరమల్లు, రాజా సాబ్ రెండు సినిమాలు కూడా వేరు వేరు కథలతో వస్తున్నాయి. వీరమల్లు సినిమా పీరియాడికల్ కథతో ఒక బందిపోటు దొంగ కథతో వస్తుంటే రాజా సాబ్ మాత్రం థ్రిల్లర్ కథతో వస్తుంది. ఈ రెండు సినిమాలు కూడా హిట్టు పడితే మాత్రం నిధి తిరిగి ఫాం లోకి వస్తుందని చెప్పొచ్చు. నిధి లాంటి అందాల భామకు తెలుగులో అవకాశాలు వస్తున్నా కూడా ఆమె కావాలని కాదంటుందని అంటున్నారు. మొన్నటిదాకా తమిళ్ లో బిజీగా ఉంది కాబట్టి తెలుగు సినిమాలు చేయలేదు కానీ ఇప్పుడు అక్కడ కూడా పెద్దగా ఆఫర్లు లేవు కాబట్టి తెలుగులో నిధి అగర్వాల్ బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. నిధి తెలుగులో బిజీ అయితే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే అని చెప్పొచ్చు. పవన్, ప్రభాస్ లాంటి స్టార్ హీరోల సినిమాల్లో ఒకేసారి ఛాన్స్ అందుకున్న నిధి ఆ సినిమాలు 3, 4 నెలల గ్యాప్ లో రిలీజ్ అవ్వడంతో అమ్మడికి కలిసి వచ్చేలా ఉంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com